17 వ సంవత్సరంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | పేజీలు 13

పుత్తూరు వైసీపీ కు భారీ షాక్ ఇచ్చిన సీనియర్ నేత

నగరి నియోజకవర్గంలో ముఖ్యనేతల వలసలు కొనసాగనున్నట్లు చర్చ

పుత్తూరు, మేజర్‌న్యూస్

నగరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నటువంటి నాయకులు ప్రస్తుతం మంత్రి రోజా వైఖరి నచ్చక టిడిపిలో చేరుతున్నారు. ఇందులో భాగంగానే నారా చంద్రబాబు నాయుడు సత్యవేడు పర్యటనలో భాగంగా విచ్చేయడంతో పుత్తూరు పట్టణానికి చెందిన వైసీపీ బీసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పుత్తూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ డి.ఎన్.ఏలుమలై(అమ్ములు), డిసిసిబి జిల్లా మాజీ డైరెక్టర్ లక్ష్మీపతి యాదవ్, బిల్డర్ వెంకటముని లు నగరి నియోజకవర్గ తెలుగుదేశం

మిగతా 2లో

మే 14 నుంచి 22 వరకు
గంగజాతర వేడుకలు

దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి వెల్లడి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలక్షన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకలను మార్పు చేస్తున్నట్లు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం శ్రీతాత య్యగుంట గంగమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ ఈవో కె. మమతతో కలిసి ఆయన గంగ జాతర వివరాలను తెలియజేశారు.

మిగతా 2లో

మహిళల అభ్యున్నతే కుటుంబ అభివృద్ధి

హామీల అమలుకు కట్టుబడి ఉంటన్నాం... కూటమి అభ్యర్థులను గెలిపించండి...మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

మహిళల మధ్య పుట్టిన రోజు వేడుకలు

గూడూరు, మేజర్‌న్యూస్

మహిళల చైతన్యంతోనే కుటంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాయని మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. వనివారం మద్యాహ్నం గూడూరు పట్టణంలో జరిగిన ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ రంగాల మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హెలిపాడ్ నుండి నేరుగా గూడూరు లోని సభా ప్రాంగణంలో తన జన్మదినం పురస్కరించుకుని పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు రక్తదానం కార్యక్రమం ను సందర్శించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ సభా ప్రాంగణంలో మహిళలునినాదాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నా 45సంవత్సరాల రాజకీయ జీవితంలో పుట్టినరోజు ఎప్పుడు జరుపుకోలేదని, ఈ రోజు ఇంతమంది మహిళల మధ్యలో జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.

మిగతా 2లో

జిల్లా వ్యాప్తంగా
మూడవ రోజు 20 నామినేషన్లు దాఖలు

జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు – 2024 కు సంబంధించి జిల్లాలో మూడవ రోజు 20 నామినేషన్లు దాఖలైనాయని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగిందన్నారు. నియోజకవర్గాల వారీగా మూడవ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

మిగతా 2లో

పుట్టినరోజు నాడు చెబుతున్నా..
ఏపీని నెంబర్ వన్ చేసి చూపిస్తా...

వివరాలు 8 లో

వివరాలు 4 లో

నామినేషన్ దాఖలు చేస్తున్న బియ్యపు మధుసూధన్ రెడ్డి

టీడిపిలో చేరిన యాదవ నాయకులు

వివరాలు 2 లో

అధికారులకు సూచనలు ఇస్తున& ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

మద్యం అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ

హద్దు మీరితే చర్యలు తప్పవు ...ఎస్ ఈ బి, ప్రాబిషన్ ఎక్సేంజ్ శాఖల సమన్వయ సమావేశంలో ఎస్పీ

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా పరిధిలో మద్యం అమ్మకాలపై, మద్యం అక్రమంగా కలిగిన విషయాలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, హద్దు మీరితే చర్యలు తీసుకొని కట్టడి చేయాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అధికారులకు సూచించారు. శనివారం పోలీస్, సెబ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి సమన్వయం సమిష్టి కార్యాచరణను దిశా నిర్దేశం చేశారు.ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ పొందిన మద్యం విక్రయ దారులను తరచుగా తనిఖీలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అనధికార వ్యక్తులకు మద్యం విక్రయించకుండా నిరోధించాలన్నారు. బార్‌లలో అక్రమాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి, తరచుగా ఎక్సైజ్ సీఐలు మద్యం దుకాణాలు, బార్లలో పెద్ద మొత్తంలో మద్యం అమ్మకాలు సమయ ఉల్లంఘనలు జరగకుండా తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు

మిగతా 2లో

జిల్లా వ్యాప్తంగా

మూడవ రోజు 20 నామినేషన్లు దాఖలు

దాఖలైన నామినేషన్ల వివరాలు:తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం .వి.సి. నవీన్ గుప్తా వెలగపల్లి (ఇండిపెండెంట్),. వి.సి. నవీన్ గుప్తా వెలగపల్లి (భారతీయ జనతా పార్టీ) ,. గుర్రప్ప పెనుమూరు (బహుజన సమాజ్ పార్టీ),– గూడూరు ,.అన్నెం మల్లికార్జున (బహుజన సమాజ్ పార్టీ) సూళ్ళూరుపేట ,.బురకాల లీలా మోహన్ (ఇండిపెండెంట్),122 వెంకటగిరి,ఏ నామినేషన్ లు దాఖలు కాలేదు. చంద్రగిరి.. సి. చరణ్ (ఇండిపెండెంట్)తిరుపతి....పి. మురళి (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా) ,. ఎం. నీలకంఠ (జై హింద్ూస్థాన్),.ఆర్. కృష్ణ చైతన్య (ఇండిపెండెంట్),.పెంచల ప్రసాద్ వసిలి (ఇండిపెండెంట్),.కె. భార్గవ్ (ఇండిపెండెంట్).పాపిరెడ్డి గారి సోమశేఖర్ రెడ్డి (ఇండిపెండెంట్),.సోడిశెట్టి నరేశ్ (ఇండిపెండెంట్),.నెల్లేపల్లి బెనర్జీ (ఇండిపెండెంట్) పి. సాయి ప్రసన్న కుమార్ (ఇండిపెండెంట్) శ్రీకాళహస్తి.... తీగల భాస్కర్ (స్వతంత్ర అభ్యర్థి),. బియ్యపు మధుసూదన్ రెడ్డి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ),. బియ్యపు శ్రీవాణి (యువ జన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ),. పి. రాజేష్ నాయుడు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ)

సత్యవేడు . హెచ్ . హేమలత (తెలుగు దేశం పార్టీ) జిల్లా కేంద్రంలోని తిరుపతి పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని సదుపాయాలను సంబంధిత అధికారులు కల్పించారు.

టిడిపిలో చేరిన యాదవ నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...గత కొంతకాలంగా తిరుపతిలో అధికార అహంతో వైసీపీ పార్టీలో ఇమడలేక ఆ పార్టీకి చెందిన ప్రముఖ యాదవ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం గూడూరు లో జరిగిన ప్రజాగళం సభకు హాజరైన చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ కట్ట జయరాం యాదవ్, తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఈ వెంకటాద్రి యాదవ్, తో పాటు 28 మంది పార్టీలో క్రియశీల నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతికి చెందిన వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన పి.వెంకటేష్, జస్వంత్, పఠాన్ మోబిన్, సాయి, ఎస్. వేణునాగేశ్వరావు, శరత్ రాయల్, హిమబిందు, బాలాజీ, రాజేష్, ఎం.ఆర్.రవీంద్ర,గురవయ్య,పి కుమార్ రెడ్డి, జమునేశ్వరయ్య, జె ముని కుమార్,పి చంద్రశేఖర్, వెంకటేష్, బి వెంకటాద్రి, .కె వెంకటేష్, కె జీవరత్నం, కె బాలాజీ, ఏం రాజేష్, జి సుబ్బరత్న, కె మునీశ్వరి ఉన్నారు.

మద్యం అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ

. ఇప్పటి వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలలో అక్రమాలకు పాల్పడిన 15 మంది సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్‌లపై 9 కేసులు నమోదు చేసి వారిని విధుల నుంచి తొలగించామన్నారు. ఇంకా ఎవరైనా పెద్దమొత్తంలో మద్యం కేసులను సరఫరా చేసిన సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్, సెబ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా సమర్థవంతంగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పిలుపునిచ్చారు.ఈ సమన్వయ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ డిస్టలరీస్ శ్రీనివాసాచారి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానకిరామ్, ఓజిలి ఐఎంఎఫ్ఎల్ డిపో మేనేజర్ సత్యనారాయణ బాబు, ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా లోని సెబ్, పాల్గొన్నారు.

జగనన్నకు మరోక అవకాశం కల్పిద్దాం

ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్,నాగేశ్వరరావుల... పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలకు మద్దతుగా ప్రచారం

సోమల,మేజర్ న్యూస్:– జగనన్నకు మరోక అవకాశం కల్పిస్తే గ్రామాలలో మరింత అభివృద్ధి చెంది,అక్క చెల్లమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్,నాగేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు గంగాధరం, మాజీ అధ్యక్షుడు శీలం బాస్కర్ తెలిపారు.శనివారం మండలంలోని అన్నెమ్మగారిపల్లె ,పేటూరు,పెద్ద ఉప్పరపల్లె,ఆవులపల్లె,సంజంపేట తదితర పంచాయతీలలో పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ పార్టీలు కుల,మతాలకతీతంగా జగనన్న ఐదేళ్ల పాలనలో అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పేదల ఇంట్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వలంటీర్ల వ్యవస్థ,సచివాలయ వ్యవస్థల ద్వారా దేశంలో ఏ ముఖ్యమంత్రి సహసించని విధంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారని ఇలాంటి మహోన్నత కార్యక్రమం చేపడుతూ అన్ని వర్గాలకు అండగా ఉన్న జగనన్నకు మనం అందరం అండగా నిలవాల్సిన సమయం అసన్నమైందని తెలిపారు.మే 13 వ తేదిన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలకు మండలం నుంచి అధ్యధిక మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.గడప గడప వద్దకు వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన లబ్ధిని వివరించి మళ్లీ ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.సోమలలో సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ రాజేశ్వరి,వైస్ ఎంపీపీ ప్రభాకర,మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ వసమతమ్మ,వెంకటరమణ ఆధ్వర్యంలో సోమల హరిజనవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని 15 పంచాయతీలలో సర్పంచులు,ఎంపీటీల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో నియర్ నేతలు గణపతి,జిలానీ,మస్తాన్,బషీర్, రమణా రెడ్డి సూర్యనారాయణ,సర్వేశ్వరి, ,వేణుగోపాల్ రెడ్డి ,కొదండరాజు,బాబురెడ్డి,మల్లప్ప,శ్రీరాములు,చెన్నకేశవులు(,కేసి),పీఎల్ఆర్ రాజారెడ్డి,అదుసుపల్లె సురేంద్ర,ఇక్బాల్, గౌస్ పీర్, జుబెర్,షాహీద్,కుమార్ రాజ,గన్నావారిపల్లె శ్రీకాంత్,గన్నా పురుషోత్తం,అదుసుపల్లె గురుప్రకాష్, సాంబయ్య,రాంబాబు,తాతమల్లయ్య,ఆటో యూనియన్ అధ్యక్షుడు మునిరాజ,ప్రసాద్ సోషల్ మిడీయా నియోజకవర్గ కన్వీనర్ షేక్ బాషా పాల్గొన్నారు.

టిడిపి అధినాయకుడు జన్మదిన వేడుకలు

ఆయురారో గ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అనుపల్లి పంచాయతీ టిడిపి నాయకులు , బీసీ సెల్ అధ్యక్షులు జవ్వాది ప్రకాష్ యా దవ్, సోమశేఖర్ శెట్టి రూప చంద్ర రాయల్, బండి విజ య్ కుమార్ రెడ్డి, కొర్రకుంట నరసింహారెడ్డి, మధుసూదన్ రాయల్, ఎద్దుల గుణసుందర్. చిట్టిబాబు రాయల్, చిట్టిబాబు రెడ్డి, భయ్యా రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రామచంద్రపురం,మేజర్ న్యూస్...రామచంద్రపురం మండలం అనుపల్లి పంచాయతీ అనుపల్లి,గోకులాపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు లీలా మోహన్ నాయుడు ,జెడి జగన్ రాయల్, నరసింహారెడ్డి,ఆధ్వర్యంలో 40 కేజీలు భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వాంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ నాయ కులు కృషి చేయాలని లీలా మోహన్ నాయుడు పిలు పునిచ్చారు. భగవంతుడు వారికి సంపూర్ణ

పుత్తూరు వైసీపీ కు భారీ షాక్ ఇచ్చిన సీనియర్ నేత

పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరి చేరికతో నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబంధించి ముఖ్య నేతలు త్వరలో టిడిపిలో చిరుతరేమన్నా పుత్తూరు మున్సిపాలిటీలో చర్చ జరుగుతుంది. ఈ పరిణామాలని మంత్రి రోజా ఎలా తట్టుకొని ఎన్నికల్లో నెగ్గుతారో వేచి చూడాల్సి ఉంది.

మహిళల అభ్యున్నతే కుటుంబ అభివృద్ధి

అలాగే దీపం పథకం ప్రవేశపెట్టిన ఘనత కూడా ఎవరిదో మీకు బాగా తెలుసు అని, రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతీ కుటుంబం లో 18సంవత్సరాల నుండి 59సంవత్సరాలలోపు మహిళలకు నెలకు 1500రూపాయలు ఇచ్చి మీరు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తాను అన్నారు. ఆడబిడ్డ నిధి కింద చదువుకునే పిల్లలకు 15000రూపాయలు ఇస్తానని, వృద్ధులు, మహిళ లకు పింఛన్ 4000రూపాయలు, వికలాంగులకు 6000 ఇస్తానని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారికి భరోసా నగదు ఇస్తానని, ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఇల్లు ఇస్తానని, జగన్ రెడ్డి ఇచ్చింది ఇళ్ళు కాదు అని గూళ్ళు అని, మా ప్రభుత్వం రాగానే ఇల్లు ఇచ్చి, ఇల్లు కట్టుకునేందుకు రుణాలు కూడా ఇస్తానని,సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలందరికి ఆమోదయోగ్య మైన పరిపాలన అంటే ఏంటో చూపిస్తా అని తెలియజేసారు. ప్రజలకు మేలు జరగాలంటే తిరుపతి ఎన్డీఏ కూటమి ఎంపీగా అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుని, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. జగన్ రెడ్డి ఇన్నిరోజులు బటన్ నొక్కి ప్రజల సొమ్ము అబాసు పాలు చేస్తే, ఈసారి మీరందరూ గట్టిగా సైకిల్ గుర్తు, కమలం గుర్తు పైన బటన్ నొక్కి దేశం లో బీజేపీ ని, రాష్ట్రం లో బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించాలని మహిళలకు పిలుపునిచ్చారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాసిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, పెద్దాయన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గూడూరు పట్టణం లో అదికూడా మహిళల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. టీడీపీ బీజేపీ జనసేన ఐకమత్యం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. గూడూరు ఎమ్మెల్యే, ప్రస్తుతం తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడు తూ, బీజేపీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీలో దళితులకు విలువ లేదని, నేను పార్టీ కోసం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకోకుండా ఒక ఆకులా విసిరేయడం జగన్ మోహన్ రెడ్డి, నిబద్ధత అన్నారు. వైసీపీ పార్టీ డ్రామా కంపెనీ లాగా తయారైందని, జగన్ రెడ్డి పాలన లో ఉన్నంత అవినీతి దేశంలో ఎక్కడ కూడా లేదని తెలియజేసారు. రాష్ట్రం బాగుండాలి అంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరతను వివరించారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి, గంగాప్రసాద్ నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ,, శీలం కిరణ్ కుమార్, పనబాక కృష్ణయ్య, పురుషోత్తం రెడ్డి,తీగల చంద్రశేఖర్, టీడీపీ జనసేన బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

మే 14 నుంచి 22 వరకు గంగజాతర వేడుకలు

దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి వెల్లడి

ఎన్నికల కోడ్ అమలుతో పాటు సెక్షన్ 144 అమలులో ఉండడంతో పోలీసు బందోబస్తు, ప్రొడెక్షన్ ఇవ్వడం కష్టతరం కావడంతో ఈ నిర్ణయం తీసుకోవడం. జరిగిందని తెలిపారు. గంగమ్మ తల్లి జాతర అంటే అత్యధిక సంఖ్యలో భక్తులు జాతర మొక్కులు చెల్లించుకోవడంతో పాటు అమ్మవారిని దర్శించుకోవడంతో ఎలాంటి సమస్య తలెత్తకుండా అమ్మవారికి పుట్టింటి సారె సమర్పించే అవిలాల వారు, జాతర చాటింపు చేపట్టే కైకాల వారు, అమ్మవారి విశ్వరూపం రూపొందించే ఆచారులతో పాటు ఆగను పండితులతో చర్చించి అమ్మవారి జాతర వేడుకల మార్పుకు నిర్ణయించామని తెలిపారు. అనవాయితీగా అమ్మవారి జాతరకు మే 7వ తేదీన అమ్మవారి పుట్టింటి నుంచి సారె తేవడంతో జాతర చాటింపు చేపట్టి 14వ తేదీన గంగమ్మ జాతర చేపట్టాల్సి ఉందన్నారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్ సూచనతో అమ్మవారి జాతర వేడుకలను మే 14న అవిలాల నుంచి అమ్మవారి పుట్టింటి సారె తీసుకొచ్చి జాతర చాటింపు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం 21వ తేదీన గంగమ్మ జాతర అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 22వ తేదీన చేపట్టే అమ్మవారి విశ్వరూప దర్శనంతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ముగియనుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకొని భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వెంకటేశ్వరునికి పూజలు

కోట, మేజర్ న్యూస్:కోట పట్టణ పరిధి లోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలో కొలువైన వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారము భక్తులు పోటె త్తారు.స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. తెల్లవారు జామునే ఆలయానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ పురోహితులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

తెలుగు నిపుణులు వింగ్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

రేణిగుంట, మేజర్ న్యూస్:తెలుగు నిపుణులు వింగ్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.పి.డబ్ల్యు శ్రీ కాళహస్తి అధ్యక్షుడు కె మోహన లాల్, తిరుపతి పార్లమెంట్ జనరల్ సెక్రటరీ చాళుక్య, మరియు సభ్యులు విష్ణు, శివశంకర్, భాను, భార్గవ్, తేజ,వెంకట ముని, నరేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి

వెదురుకుప్పం,మేజర్న్యూస్:
మండలంలోని చవట గుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్య నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

అంతర రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు వద్ద ప్రతి వాహనం తనిఖీ చేయాలి... ఆర్ ఓ .పి.శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:ఎన్నికల విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయడం జరుగుతుందని 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలె క్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నం మా వేశం నందు డి ఎస్పీ లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ రాజ గోపాల్ రెడ్డితో కలసి 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించిన ఎఫ్ ఎస్ టి,వి వి టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి, యం సిసి,ఎక్సపెండెచర్, రూట్ ఆఫీసర్లు, మరియు సెక్టోరియల్ ఆఫీసర్లు,మాన్ పవర్ మేనేజ్మెంట్ టిమ్స్ నిర్వహించవలసిన విధుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విదుల లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి టిమ్స్ తనిఖీ సమయం నగదు,వెండి,బంగారం,వివిధ రకాల ఆర్టికల్స్,మద్యం వంటి వాటికి సంబంధించిన పూర్తి వివరాల ను అదే రోజు ఈ సి యం ఎస్ సీజర్ యాప్ లో అప్ లోడు చేయాలని సం బందితా టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు ను ఆదేశించారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి,యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ తహశీల్దార్ కార్యాలయం నుండి రేట్ చార్ట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ బాధ్యత చాలా ముఖ్యమైనదన్నారు. గత నెల 16 న ఎన్నికల కమిషనర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, అప్పటి నుండి మోడల్ కోడ్ అప్ కాంటాక్ట్ ఆములలో ఉందని రాజకీయ పార్టీలకు ఇచ్చిన వాహనాలకు అనుమతి కాపీని సంబందించిన వాహనం పై అతికించాలన్నారు. ప్రతి ప్రచారాల వాహనాలను పరిశీలించి అనుమతులు లేని వాహనాలను వెంటనే సీజ్ చేయాలని, రాజకీయ పార్టీలు ప్రచార సమయంలో బాణాసంచా లు కాల్చాటకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా బాణాసంచాలు కాల్చితే వారి పై కేసు నమోదు చేయాలన్నారు.నామినేషన్లు వేసే అభ్యర్థి వారి ఇంటి నుండి బయలుదేరినపటి నుండి ప్రతి పైసా ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమ చేయాలన్నారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి తో పాటుగా యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ విధుల నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్తగా విదులు నిర్వహించాలన్నారు.ఎక్కడైనా రాజీపడిన విషయం ఆర్ ఓ దృష్టికి వస్తే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు.ముఖ్య పార్టీల నాయకులు నిర్వహించే సమావేశాలు, ప్రచారాల కు సంబందించి ముందస్తుగానే సమాచారం తీసుకొని వాటికి సంబంధించి వందశాతం నిగా పెట్టాలని, అవసరమైతే టిమ్స్ ను పెంచుకోవలన్నారు. 24/7 గా షిఫ్టుల గా విధులు నిర్వహించని సంబందితా నోడల్ అధికారులను ఆదేశించారు. మరో సారి నియోజకవర్గ పరిధిలో సెక్టోరియల్, రూట్ అధికా రులు,యం పి డి ఓ లు బి యల్ ఓ లతో కలసి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని,ఇంకా కొన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఉన్నాయా లేదాని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పూర్తి చేయించాలని యం పి డి ఓ లను ఆదేశించారు.ఎన్నికల విధులకు కేటాయించిన పి ఓ లు,ఏ పి ఓ లు,ఓ పి ఓ లకు పోస్టల్ బ్యాలెట్స్, మరియు విభిన్న ప్రతి భావంతులు,85 సంవత్సరాల పై బడిన వారికి ఇంటి నుండి ఓటు హక్కును వినియోగించుకొనుటకు ఫారం 12 ను అందజేసి వారి ఇష్ట ఇష్టాలను ఆదివారం సాయంత్రానికల్లా తీసుకోవలన్నని పోస్టల్ బ్యాలెట్ మరియు మాన్ పవర్ టీం నోడల్ అధికారు లను ఆదేశించారు.ఇప్పటి వరకు సిజింగ్ చాలా తక్కువగా చేయడం జరిగిందని, ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి టిమ్స్ బాధ్యత తో పని చేయాలన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి అంతర్ రాష్ట్రల సరిహద్దు లో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని.జిల్లాలో పోలీసు శాఖ ద్వారా 18 పోలీసు చెక్క పోస్టులు ఏర్పాటు చేయడం, ముందస్తు సమాచారం ఉన్న,అనుమానం కలిగిన,వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల పరిశీలకులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారు వారు ప్రతిది పరిశీకిస్తారని, అప్పుడు వారు ఏ సమాచారమైన అడగవచ్చునని అందుకోసం మీ వద్ద మీకు సంబందించిన పూర్తి సమాచారాన్ని మీ వద్ద ఉంచుకోవలన్నారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి టిమ్స్ వారికి కేటాయించిన పరిధిలో పర్యటిస్తూవుండలన్నారు. ఎక్కడైనా యం సి సి వైలేషన్ జరుగుతుందని మా దృష్టికి వస్తే సంబందితా టిమ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీరు చేసిన ప్రతిది రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ. చిత్తూరు గుడిపాల మండలాల తహశీల్దార్ లు శ్రీనివాసులు రెడ్డి,విజయలక్ష్మి, ఎంపీడీవోలు సుధాకర్ రెడ్డి, రాజా శేఖర్ రెడ్డి,సెక్టోరియల్, రూట్,ఆఫీసుర్లు, వివిధ రకాల టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను వెదురుకుప్పం తెలుగు తమ్ముళ్లు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పం టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

దొరవారిసత్రం మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలును ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో ముందుగా దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసనాయుడు. మండల నాయకులతో కార్య కర్తలతో కలిసి కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా వేమసాని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది, అయితే రాబోయే ఎలక్షన్ లో సూళ్లూరుపేట నియోజకవర్గానికి,టిడిపిపార్టీ, బిజెపి, జనసేన, కూటమి అభ్యర్థి నెలవల విజయశ్రీ ని అఖండ మెజారిటీ తో గెలిపించి, పుట్టినరోజు కానుకగా చంద్రబాబు నాయుడు కి ఇవ్వాలని నాయకులను కార్యకర్తలను అభిమానులను కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, జై టిడిపి, జై చంద్రబాబు నాయుడు,అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇట్లగుంట రత్నయ్య, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ అధ్యక్షులు ఎస్. కె షబీర్, ఏకొల్లు మాజీ సర్పంచి యాగాని కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మండల నాయకులు కిషోర్ నాయుడు, గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, రాజేంద్ర నాయుడు, రామయ్య, పరంధామయ్య, సుబ్రహ్మణ్యం, కాలయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన దువ్వూరు

దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-దొరవారిసత్రం మండల పరిధిలోని పూలతోటమిట్ట గ్రామనికి చెందిన కుంపటి సురేష్(46) అను అతను గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసినిది ఆ కుటుంబాన్ని శనివారం వైసిపి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ వైసీపీ పార్టీలో మంచి కార్యకర్త అతను చనిపోవడంతో మంచి కార్యకర్తను కోల్పోయినమని అన్నారు. మృతుడుకి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఇతను ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని జీవనం సాగించాడు. అతనికి ఆరోగ్యం నశించడంతో మృతిచెందడంతో కుటుంబ సభ్యులకు తీరని లోటు ఏర్పడింది. అని అన్నారు. ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వపరంగా ఈ కుటుంబానికి అందే ప్రతి ఒక పథకాన్ని అదేవిధంగా చూసుకుంటామని తెలియజేశారు. పిరితోపాటు పూలతోటమిట్ట గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు జాల రాజగోపాల్, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు వెదురుకుప్పం విద్యార్థి

వెదురుకుప్పం, మేజర్న్యూస్:వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జి గౌతమ్ జాతీయస్థాయి జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగినదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ,పీడీ రమేష్ శనివారంతెలియజేశారు. ఎంపికైన క్రీడాకారుడు కర్ణాటక రాష్ట్రం తుమ్మకూరులో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా లిజిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన యాదవ్లి మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారుని అభినందించడం జరిగినది.

6 మంది వాలంటీర్లు రాజీనామా

కోట, మేజర్ న్యూస్: కోట మండలం సిద్దవరం సచివాలయాయంలో విధులు నిర్వహిస్తున్న కర్లపూడి గ్రామానికి చెందిన 6 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. శనివారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత నాలుగు అన్న ర సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, రోగులు అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందజేశామే తప్ప మేము ఎలాంటి రాజకీయాలు చేయలేదన్నారు. కానీ తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు వాలంటీర్లను ఇబ్బందులు పెడుతూ, హేళన చేస్తున్నారని మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామా చేస్తున్నామన్నారు.

బిఎస్‌పి అభ్యర్థిగా
రిట్నెర్డ్ జడ్జి గురప్ప నామినేషన్

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:తిరుపతి పార్ల మెంటు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అభ్య ర్థిగా రిట్నెర్డ్ జడ్జి, ఆ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ పె నుమూరు గురప్ప శనివారం కలెక్టర్ కార్యాల య ంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఆయనతోపాటు బిఎస్‌పి జిల్లా అధ్య క్షులు పేరాల జయచంద్ర, అసెంబ్లీ అధ్యక్షులు కె. వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు ఎం.నాగరాజ, మ హా ఎష్ వున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ రానున్న ఎన్నికల్లో బీఎస్పీ తిరుపతి పార్లమె ం టు బిఎస్పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజ లు ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

మహబూబ్ బాషా

రేణిగుంట, మేజర్ న్యూస్:టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎ మ్మె ల్యే అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొ జ్జాల సుధీర్ రెడ్డి గెలుపు కోసం రేణిగుంట పట్ట ణంలోని భుగ్గు వీధిలోని ప్రచారం చేపట్టిన రేణి గుంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు ప్రచార కా ర్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అ ధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో ఏఒక్క అభి వృద్ధి చెందలేదన్నారు. ఈ సారి జరగ బోయే ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల సు ధీర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. రేణిగుంట అభివృద్ధికి ప్రతి ఒక్క ఓటరు భాగ స్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకుడు మునీర్, క్లస్టర్ ఇన్ ఛార్జి డి. పు ష్పానాధన్, శివయ్య నాయుడు, కొరియర్ రవి, మాజీ పిహెచ్. సి చైర్మన్ దేవుళ్ళ రమణ, టిడిపి నా యకులు ఎం జి రెడ్డి, నాగేశ్వర్ రావు సంపత్, ఒద్ది మిట్టకిరణ్,సిటిసుబ్రమణ్యం, సుదమ్మ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గం జన నీరాజనాల నడుమ
బియ్యపు మధు నామినేషన్

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ అశేషంగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నా యకుల నడుమ శనివారం అట్టహాసంగా జరిగింది. ముందుగా శ్రీరామనగర్ కాలనీలోని విజయ గణపతి ఆలయం నుంచి బీపీ అగ్రహారం వరకు అభిమానులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీ చేప ట్టారు. అక్కడి నుంచి వాహనంలో భారీగా తరలివచ్చిన అభిమా నులు, కార్యకర్తలు నాయకులు, పట్టణ ప్రజల మధ్య నాలుగు మాడ వీధుల గుండా అభివాదం చేస్తూ రిటర్నింగ్ అధికారి కా ర్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఆయన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులను వెనక కూర్చోబె ట్టు కుని తానే స్వయంగా స్కూటీని నడుపుకుంటూ రిటర్నింగ్ అది కారి కార్యాలయం వరకు చేరుకోవడం అందర్నీ ఆశ్చర్య పరి చింది. అక్కడి నుంచి ఆయన ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మె ల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మి ద్దెల హరి, అంజూరు శ్రీనివాసులతో కలిసి ఆర్వో కార్యాల యా నికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అంతకంటే ముందు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేయడం గమనార్హం. నామినేషన్ వేసిన అనంతరం ఆర్వో కార్యాలయం బయట బియ్యపు మధు మీడ ియా ముఖంగా మాట్లాడారు. నేనెప్పుడూ లోకల్. ఆయన ఎప్పు డూ నాన్ లోకలే అంటూ బొజ్జల సుధీర్ రెడ్డిపై విమర్శలు చే శారు. మనకు ప్రాణం మీదకొస్తే సమీపంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లి ప్రాణాలు కాపాడుకుంటామనీ, అలా కాదని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పోతే ప్రాణాలు పోగొట్టుకో వాల్సిందేన ంటూ సుధీర్ రెడ్డి నుద్దేశించి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అన్నా అంటే నేనున్నాననే నేను కావాలో. లేకుంటే ఏం కావాలన్నా హైదరాబాద్ కు రండిని చెప్పే సుధీర్ రెడ్డి కావాలో ప్రజలు ని ర్ణయించుకోవాలని సూచించారు. సుధీర్ రెడ్డి లాగా నాకు గోవాలో ఇల్లు లేదనీ, నేను శ్రీకాళహస్తిలోనే ఉంటున్నాననీ, ఇక్క డే నా జీవితమని స్పష్టం చేశారు. నా నామినేషన్ కు వచ్చిన జన సంఖ్యను చూస్తే గత ఎన్నికలల్లో నామెజారిటీ గుర్తుకు వచ్చిం దనీ, ఈ ఎన్నికల్లో అంతకుమించి మెజారిటీని నా నియోజక వర్గం ప్రజలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నవ ర త్నాలతో పేదల బతుకుల్లో నవ్వులు పూయించిన జగన్ ప్రభు త్వానికి అండగా నిలబడాలని ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపా యి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గు ర్తుపై రెండు ఓట్లు వేసి గురుమూర్తిని, మదన్నను గెలిపించాలని కోరారు. బావతో కలిసొచ్చిన 'ఎస్ఎస్ఆర్' ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు ప్రక్రియలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. ఇన్నాళ్లు ఎడమొఖం పెడ ముఖంగా ఉన్న ఆయన బామ్మర్ది సామాను శ్రీధర్ రెడ్డి అనూహ్యంగా తన అక్క బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డితో కలిసి శ్రీకాళహస్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద తన అనుచరగణంతో సందడి చేశారు. అం తేనా. అక్కడితో ఆగకుండా అక్కను తీసుకొని నేరుగా ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి శ్రీవాణి రెడ్డి చేత దమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయించారు. ఇన్నాళ్లు మధుసూదన్ రెడ్డి, సామాను శ్రీధర్ రెడ్డి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థి తులు ఉండేవి. అయితే బావ నామినేషన్ నాడు విభేదాలన్నిటి ని పక్కన పెట్టి ఎస్ఎస్ఆర్ తన అక్కతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద కనిపించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు

కార్వేటినగరం, మేజర్ న్యూస్:కార్వేటి నగరం మండల కేం ద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు శనివారం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యద ర్శి రాజేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గంగా ధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ శాంతా రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి శ్రీరామ రక్ష అని మళ్ళీ చంద్రబాబు నాయుడు సీఎం కావడం తద్యమని నాయకులు కార్యకర్తలు ప్రజల దీవెనలు బా బుకి మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు అని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలుపు ంచు కుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించగల నాయకుడు చ ంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగే శ్వరరాజు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్, ప్రసాద్, దామోదరం, కుమార్, ఈ శ్వర్, షాబీర్, జగన్నాథం, రాజా, నిధి, జనసేన పార్టీ నియో జకవర్గ బాధ్యులు యుగంధర్ వారి బృందం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, వారి బృందం, హేమం త్ కుమార్, గణేష్ రాజు, మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక వైద్యంతో బాలుడు ప్రాణం కాపాడిన సన్ ప్రైమ్ హాస్పిటల్

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:ఈనెల 15వ తేదీన 9 ఏ ళ్ల బాలుడు నేత్రేష్ ప్రమాదవశాత్తు 1వ అంతస్తు నుంచి కి ంద పడి తీవ్ర గాయాలతో ప్రాణాపాటి చేరుకున్నారని తెలి పారు. హాస్పిటల్లో శనివారం నిర్వహించిన మీడియా సమావే శంలో సన్ ప్రైమ్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ పూర్ణ గణేష్, డాక్టర్ ప్రతాకర్, డాక్టర్ అవిత మాట్లాడారు. వారి తల్లిదం డ్రులు సన్ ప్రైమ్ హాస్పిటల్ ను సంప్రదించడంతో తము తక్షణం స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. తీవ్ర గాయాలతో హాస్పిటల్ కు విచ్చేసిన బాలుడికి అత్యవసర శాస్త్ర చికిత్స అవసరం కా వడంతో అవసరమైన అన్ని స్కాన్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ బాలుడికి అత్యధిక వైద్య సౌకర్యాలతో మెదడుకు ఆప రే ంషన్, ఆర్థోపెటిక్ ప్లాస్టిక్ సర్జరీ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తు మిద్ది పైనుంచి కిందపడి బాలుడి తలకి బలమైన గాయాలతో పాటు పుర్రె ఎముక పగిలి మెదడులో గడ్డ కట్టడంతో పాటు బాలుడు ముం దుగానే మూర్చడంతో బాధపడేవారు. ఈ మేరకు నెల్లూరు, చెన్నై వంటి సిటీ లలో లభించే వైద్య సేవలను హాస్పిటల్లో అ ందించి మెదడుకు ఆర్థోపెటిక్ ప్లాస్టిక్ సర్జరీ చేయడం జరిగి ందన్నారు. ఇదివరకే బాలుడికి ఫిట్స్ వ్యాధి ఉండడంతో కష్టమైనా ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించి బాలుడు పాన పరిస్థితిని తప్పించినట్లు తెలిపారు. ఆ బాలుడికి నిర్వహించిన ఆపరేషన్ లో న్యూరో సర్జన్, ప్లాస్టిక్ సర్జన్ వైద్యులచే ఆపరేషన్ పూర్తి చేసి బాలుని కాపాడడం ఎంతో సంతోషకరమన్నారు. ఎయిర్ బైపాస్ రోడ్డు అపూర్వ సూపర్ స్టార్ పక్కన నున్న సన్ ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందిస్తున్న ఇలాంటి అత్యుత్తమ మెరుగైన వైద్య సేవలను ప్రజలందరూ చేసుకోవాలని వారి కోరారు.

ఎస్వీయూలో ఉద్యోగులకు జీతాలు సరే.. పారిశుద్ధ్య కార్మికులకు ఎప్పుడు?

తక్షణం వారి ఖాతాల్లో జీతాలు జమ చేయండి ఉన్నతాధికారులకు నవీన్ డిమాండ్

తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:ఎస్.వి.యులో పనిచే స్తున్న టీచింగ్,నాన్ టీచింగ్,టైం స్కేల్,ఎన్ ఎం ఆర్ లు,హోస్టల్ ఎంప్లాయిస్ 3500 మందికి ఎట్టకేలకు జీ తాలు అందజేశారు.అయితే నగరపాలక సంస్థలు పనిచే స్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఎందుకు జీతాలు చెల్లి ంచడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాయలసీమ పో రాట సమితి కన్వీనర్ పి.నవీన్ కుమార్ రెడ్డి అధికా రు లను నిలదీశారు. శనివారం మీడియాతో ఆయన మా ట్లాడుతూ.. జీతాలు సకాలంలో రానందున సకాలంలో ఈఎంఐలు కట్టలేక కుటుంబాన్ని పోషించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎస్వీ ఉద్యోగులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో తాను మీడి యా ద్వారా, అలాగే సోషల్ మీడియా ద్వారా ఎస్వీయూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో.. ఎ ట్టకేలకు వారు స్పందించి నిన్నటి రోజు శుక్రవారం వేతనాలను వారి ఖాతాలో వేయడం శుభ పరిణామం అన్నారు.అలాకాకుండా ప్రతినెలా మొదటి వారంలోనే వారి జీతాలు సకాలంలో అందిస్తే వారికి అన్ని రకాలు గా ఉపయోగంగా ఉంటుందని అన్నారు.ఇదేవిధంగా న గరపాలక సంస్థలో చాలీచాలని జీతాలతో ఎండ తీవ్ర తను సైతం లెక్కచేయకుండా ఆధ్యాత్మిక నగరాన్ని సుం దర నగరంగా పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కా ర్మికులు సుమారు వెయ్యి మందికి ఇప్పటివరకు జీతాలు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలలు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా.. ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికా రులు మానవత దృక్పథంతో ఆలోచించి పారిశుద్ధ్య కా ర్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని నవీన్ కుమార్ రెడ్డి కోరారు.

చంద్రబాబు తోనే అభివృద్ధి, సంక్షేమం

కోట, మేజర్‌న్యూస్:రానున్న ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయాల్సిన పరిస్థితులను వివ రిస్తూ కోట మండలంలో టిడిపి శ్రేణులు శనివారం ప్ర చారం నిర్వహించారు. పట్టణ పరిధిలోని శ్యామసుందర పురం గ్రామంలో తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, తిరుపతి పార్లమెంట్ బీ సీ సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు, పట్టణ అధ్య క్షు డు, ఎంపీటీసీ షేక్ షంశుద్దిన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి నియోజకవర్గం అభివృద్ధికి టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ చేసిన కృషిని వివరించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసేందుకు స ంకల్పించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పి ంచారు. ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టోను కరప త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోకర్ల మధు యాదవ్, షేక్ బాబు, నాయబ్ రసూల్, మర్రి అనిల్, తల్లం శ్రీనివాసులు, నందం మోహన్, టిడిపి మ హిళా నాయకురాలు సిద్దపరెడ్డి పోలమ్మ ,సుహాసిని టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి గాయాలు

చౌడేపల్లి, మేజర్‌న్యూస్:ఆర్టీసీ బస్సు ఎక్కుతూ జారిపడి వృద్ధురాలికి గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లి లో చోటుచేసుకుంది బాధితురాలి కథనం మేరకు వి వ రాలు ఇలా ఉన్నాయి మండలంలోని ఆమిన గుంట పంచాయతీ రామయ్య గట్లు యానాదిపాలెం కు చెందిన నాగమ్మ 68 చౌడేపల్లి కి వచ్చేందుకు రామయ్య గట్లు స్టేజి వద్దకు వచ్చింది తిరుపతి నుంచి వస్తున్న ఏపీ 03 టి సి 8095 నంబర్ గల ఆర్టీసీ బస్సును వృద్ధురాలు ఆపింది ఆమె బస్సు ఎక్కుతూ ఉండగా కాలు జారి కింద పడింది ఈ ప్రమాదంలో నాగమ్మ కాలు విరిగింది ఆర్టీసీ సిబ్బంది స్థానికంగా గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు

జీడి నెల్లూరుకు ఇద్దరు అభ్యర్థులు మూడు నామినేషన్లు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శనివారం జీడి నెల్లూరు నియోజకవర్గానికి ఇద్దరు అభ్యర్థులు మూడు నామినేషన్ లను దాఖలా చేసినట్లు ఆర్వో వెంకట శివ తెలిపారు. గాంధీ రత్నవేల్ (టిడిపి), కలత్తురు ప్రతిభా గాంధీ (వైఎస్ఆర్సిపి) రెండు సెట్లు నామినేషన్లను సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఇరు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఏ,బి ఫాంలు సమర్పించలేదన్నారు.

బీఎస్పీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

గూడూరు రూరల్ మేజర్న్యూస్: గూడూరు బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నెం మల్లికార్జున్ గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కి నామినేషన్ అందచేశారు. శనివారం ఒక నామినేషన్ ను దాఖలు చేశారు.

అభివృద్ధి మార్గదర్శి చంద్రబాబు నాయుడు

- ముందు చూపున్న బాబు ఏపీకి అవసరం
- ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు
- పార్టీ శ్రేణులు, తన కుమారుడు రాధేయ్‌తో కలిసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రసాదరావు

చంద్రబాబు నాయుడు జన్మదినంలో భాగంగా
ఎంపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు

చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్: అభివృద్ధి మార్గదర్శి టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్ డి ఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ నరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను శని వారం చిత్తూరులోని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రసాద రావుతోపాటు తన కుమారుడు, రాధేయ్ కన్స్ట్రక్షన్ అధినేత రాధేయ్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్ రాజన్, టిడిపి రాష్ట్ర అధి కార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, కాజురు బాలాజీ, నేతలు రావిళ్ళ మాధవ నాయుడు, వైపీ రాజేశ్వరి, సీఎంటి త్యాగరాజన్, రాజశేఖర్ నాయుడు, వెంకటేష్ యా దవ్, సబ్రి, రాణి, వరలక్ష్మి, వంశీప్రియ, ప్రియ, దుర్గ, టిడిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..,ఏపీ రాజకీయాల్లో టీడీపీ అధినేత చంద్ర బాబు చెరగని ముద్ర వేశారని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు ఒక పండుగ అ న్నారు. అభివృద్ధి సంక్షేమం, సంపద సృష్టికి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని దగ్గుమళ్ళ ప్రశంసించారు. ఏపీ రాష్ట్ర అనేక ఏళు ్లగా అటుపోటులకు గురి అవుతోందన్నారు. రాష్ట్రం విడిపోయిన ప్రతి సారి 20 ఏళ్లు వెనక్కి పోతోందని ఆయన అన్నారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్‌ను అత్యధిక సంపద సృష్టించే విధంగా చంద్రబాబు తీర్చిదిద్దారన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ కాకుండా మరో సైబర్ సిటీని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు హైదరాబాద్ ఆదాయం తెలంగాణకి వెళ్లితే, ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు ఉన్నారన్న విషయాన్ని గతంలో వెంకయ్య నాయుడు చెప్పారని.,. అది చంద్రబాబు నాయుడు గొప్పతనమని ప్రసాద్ రావు అన్నారు. చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకొని తాము కూడా ప్రజాసేవకు అంకితమవుతామన్నారు.యువనేత,రాధేయ్ కన్స్ట్రక్షన్ అధినేత రాధేయ్ మాట్లాడుతూ ఆధునిక యువతకు నారా చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన రోజుల్లో నిత్యం యువతి, యువకుల ఉద్యోగ, ఉపాధి కల్పినే ధ్యేయంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రపంచం మెచ్చిన నేతల్లో చంద్రబాబు ఒకరని అన్నారు. ఆయన లాంటి వారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు అవసరమన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడమే ధ్యేయంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువతకు సూచించారు.

తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తా...

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పరుస్తా

- గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి

పెనుమూరు, మేజర్న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నా తండ్రి నారాయణస్వామి అడుగుజాడల్లో నడుస్తూ.. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి మరింత అభివృద్ధి బాట పరస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కళ్యత్తూరు కృపా లక్ష్మి అన్నారు. శనివారం పెనుమూరు మండలంలోని కలవగుంట పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడప ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కామసాని విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలవకుండా పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పంచాయతీలోని గడపగడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన నవరత్న పథకాలు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చాయని మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి బాటకు సహకరించాలన్నారు. అనంతరం కలవకుంట పంచాయతీలోని పూనేపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమానికి వెళ్లిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మికి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు జిల్లా మైనార్టీ కోఆప్షన్ మెంబర్ ఆమెన్ బాయ్ ఆధ్వర్యంలో మైనార్టీ సంఘ నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మైనార్టీ సంఘాలకు ద్రోహం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఇంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఏ ఒక్క మైనార్టీ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన మైనార్టీలను ఆదుకోలేదని, ఇలాంటి మోసపూరిత మాటలతో కూటమితో నేడు ముందుకు వస్తున్న మోసగాడు చంద్రబాబు నాయుడుని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహాసముద్రం దయ సాగర్ రెడ్డి, ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ యశోద రెడ్డి, మాజీ యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నూరిశ్వర్ రెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

కలవగుంట పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప

ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి.. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ

గూడూరు రూరల్ మేజర్న్యూస్: ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి.అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు.రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో గూడూరు నియోజక వర్గ ప్రవేటు విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ ఆత్మీయ సమావేశానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరయ్యారు.మేరిగ మురళీధర్ తో పాటు పలువురు నాయకులను వివిధ ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు,ప్రిన్సిపాళ్ళు,తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ .ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు.మీ అందరినీ అడుగుతున్నా..ఒక్క అవకాశం కల్పించడం అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.నా దగ్గర వేల కోట్లు లేవు..ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.మీ అందరి ముందు ధైర్యంగా చెబుతున్నా. నేను అవినీతి పరుడిని,అవకాశ వాదిని కాదన్నారు.ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.సీఎం జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మిని,నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి,నాగులు, మహేంద్ర, సురేష్ రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణంరాజు, చంద్ర, దశరధరామి రెడ్డి, రూపవతి, నవకోటి తదితరులు పాల్గొన్నారు.

దుష్టశక్తుల కబంధ హస్తాల నుంచి చంద్రగిరిని కాపాడుకుందాం

- నిండు మనసుతో ఆశీర్వదించండి అండగా ఉంటా
- ఇంటింటి ప్రచారంలో "పులివర్తి నాని'

చంద్రగిరి, మేజర్న్యూస్: చంద్రగిరి నియోజకవర్గాన్ని 10 ఏళ్లుగా పీడిస్తున్న దుష్టశక్తుల కబంధ హస్తాల నుంచి కాపాడుకుందామని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం పంచాయితీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘారిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరాచక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని పులివర్తి నాని ఆరోపించారు. ఎర్రచందనం, ఇసుక, మఠం భూములు, గంజాయి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, తిరగబడితే కేసులు తప్ప ఎమ్మెల్యే చేసిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం లేదని అన్నారు. విచ్చల విడిగా తుడా నిధులు దుర్వినియోగం చేసి ప్రజా సంపదను దోచేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి చిట్టాను ఆధారాలతో పాటు ప్రజల ముందు ఉంచుతానన్నారు. ప్రతి పైసాకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన సమయం త్వరలో వస్తుందన్నారు. నియోజకవర్గాన్ని గాడిలో పెట్టేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని పులి వర్తి నాని మరోసారి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గా నికి న్యాయం జరగలేదని, ప్రజలు కూడా ఈ ప్రభుత్వాన్ని సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మద్యపాన నిషేధం, ఉద్యోగులకు సీపీఎస్ అమలు, రైతులకు పోలవరం, అమరావతి రాజదాని నిర్మాణం ఈ వైసీపీ ప్రభుత్వానికి చేత కావడం లేదని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రం మరలా పూర్వ వైభవం సాదించాలంటే అనుభవ శాలి, సంపద సృష్టించిన మేధావి అయిన చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమం త్రిగా రావాల్సిన అవసరం ఉందన్నారు. నిండు మనసుతో ఆశీర్వదించి, మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

తిరుమలలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

తిరుమల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవారి ఆలయం ఎదుట గల అఖిలాండం వద్ద75వ పుట్టిన రోజు సపందర్భంగా 750 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న తెలుగుతమ్ముళ్లు. అనంతరం తెలుగుదేశం నాయకుడు శ్రీధర్ వర్మ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏడు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది 75వ పుట్టిన రోజు సందర్భంగా 750 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు సమర్పించామన్నారు.

150 మంది వలంటీర్లు రాజీనామా

బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 1,2, సచివాలయం, మొగిలి, మొగిలివారిపల్లి,పాలేరు, తగ్గువారి పల్లి,నల్లంగాడు, తుంభకుప్పం, మహాసముద్రం సచివాలయాలకు చెందిన 150 మంది వాలంటీర్లు శనివారం బంగారుపాలెం మేజర్ పంచాయతీ సెక్రటరీ శంకరయ్య, ఆయా సచివాలయాల సెక్రటరీలకు రాజీనామా లేఖను సమర్పించారు. జగనన్నే గెలుపే ధ్యేయంగా పనిచేయాలనే ఉద్దేశంతో, పూతలపట్టు నియోజకవర్గం నుండి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్ ని, చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించుకోవడమే మా ధ్యేయమని వారు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఐదు సంవత్సరాలు వాలంటీర్లుగా పనిచేసిన మేము ఎంతోమందికి సేవ చేసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు మాపై విధించిన ఆంక్షలు ఎప్పటికీ నెరవేరవని, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే మా ప్రధాన కర్తవ్యం గా భావిస్తున్నామని రాజీనామా చేసిన 150 మంది వాలంటీర్లు తెలిపారు.

ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని బాలసముద్రం గ్రామపంచాయతీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రచారంలో భాగంగా పుంగనూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టికి ఒక అవకాశం ఇవ్వాలని బాలసముద్రం గ్రామపంచాయతీ లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజస్ రాజు మాట్లాడుతూ గతం లో పుంగనూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కి కంచుకోటలా ఉండేదని, మళ్లీ మనం అటువంటి పూర్వవైభవం తీసుకొని రావాలంటే మనం అందరం తెలుగుదేశం పార్టి ని ఆదరించాలని, ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు అసెంబ్లీ నుండి ఉమ్మడి తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. అసెంబ్లీ ఓటును సైకిల్ గుర్తుపై వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరప్ప, ప్రదీప్ రాజు,అనీల్ కె.శ్యామరాజు, గిరిరాజు, కుమార్ రాజు, చెంగమరాజు, ఆది, శివ, జగదీష్, బిజేపి, జనసేన, తెదేపా కార్యకర్తలు, చుక్కావారిపల్లి యువత పాల్గొన్నారు.

టీడీపీతోనే రేణిగుంట అభివృద్ధి సాధ్యం

రేణిగుంట, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలుపు కోసం రేణిగుంట పట్టణంలోని భుగ్గ వీధిలోని ప్రచారం చేపట్టిన రేణిగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో ఏఒక్క అభి వృద్ధి చెందలేదన్నారు. ఈ సారి జరగబోయే ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల సుధీ ర్రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేణిగుంట అభివృద్ధికి ప్రతి ఒక్క ఓటరు భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మునీర్, క్లస్టర్ ఇన్ ఛార్జి డి. పుష్పానాధన్, శివయ్య నాయుడు, కొరియర్ రవి, మాజీ పిహెచ్. సి చైర్మన్ దేవుళ్ళ రమణ, టిడిపి నాయకులు ఎం జి రెడ్డి, నాగేశ్వర్ రావు సంపత్, ఒద్దిమిట్ట కిరణ్ సిటి సుబ్రమణ్యం, సుదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జన్మదిన వేడుకల్లో పులివర్తి సుధారెడ్డి

చంద్రగిరి, మేజర్‌న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నా రు. భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టా రు. విధ్వంసపాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే చంద్రబాబునాయుడు తిరిగి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పులివర్తి పిలుపునిచ్చారు. భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.” అని పేర్కొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి

- బీజేపీ నాయకుడు కొల్లా చిట్టిబాబు

ఇంటింటి ప్రచారంలో భాగంగా గురజాలను గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు కొల్లా చిట్టిబాబు, టీడీపీ నాయకులు

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: చిత్తూరు నియోజక వర్గం ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని బిజెపి నాయకులు కొల్లా చిట్టిబాబు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నగరం లోని స్థానిక 29వ డివిజన్ నందు చిత్తూరు అభివృద్ధి సంకల్ప పత్రాన్ని ఇంటింటికి ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా బిజెపి టిడిపి జనసేన ఉమ్మడిగా జరిపిన ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ ప్రగతి కోసం ప్రజలందరూ ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం నవోదయ పాఠశాల ఏర్పాటు, చిత్తూరు పట్టణానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారం, చిత్తూరు పారిశ్రామిక వాడను నెలకొల్పడం, గత ఐదు సంవత్సరాలుగా పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం, ఇంటింటికి త్రాగునీటి కొళాయి కనెక్షన్లు ఇవ్వడం లాంటి ప్రధాన మైన ప్రజా డిమాండ్లను ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తీర్చడం జరుగుతుందని, కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి ఇన్చార్జ్ నాగరాజు, నాయకులు వినోద్, నరేష్, అల్తాఫ్ హుస్సేన్, పూర్ణ, రామచంద్ర, గిరిబాబు, జ్యోతి స్వరూప్, బిజెపి నాయకులు చిట్టి బాబు కొల్లా, షణ్ముగం, వాసు, రామభద్ర, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గుడిపాల, మేజర్‌న్యూస్: గుడిపాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య నాయుడు మాట్లాడుతూ పేదల పెన్నిధి నిరంతరం పేదల కోసం శ్రమించే గొప్ప నాయకుడు ఆశాజ్యోతి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అలాంటి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిజేఎం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవులు నాయుడుత్యం అనునిత్యం పేదల కష్టసుఖాలు ఆలోచించే గొప్ప నాయకుడు సమాజ అభివృద్ధికి నిరంతరం కష్టపడే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు సమాజంలో మార్పు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి బాటలో నడిపించే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిక్షణం తపించే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని 14 సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రానికి సీఎంగా పనిచేసి అభివృద్ధికి పరితపించే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని అలాంటి గొప్ప నాయకుడు పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అనిల్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు .కార్యక్రమం అనంతరం అన్నా క్యాంటీన్ ద్వారా భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు, జేజేఎం ట్రస్ట్ చైర్మన్ గురజాల చెన్నకేశవ నాయుడు , మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు , మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి చంద్రమోహన్ ,మండల ప్రచార కార్యదర్శి కిట్టు, మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు ,సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

కోట, మేజర్‌న్యూస్: మండలంలోని శ్యామసుందరపురంలో సాయి బాబా గుడి వద్ద నూతనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామిని ప్రతిష్టించి నేటితో మండలం రోజులు పూర్తయిన సందర్భంగా పూజారి దీవి అనంతబాబుచే స్వామి వారికి ప్రత్యేకహోమాలు, పూజలు, అభిషేకాలు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట నాడి నుండి మండలం రోజులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటితో స్వామివారికి మంగళాభిషేకాలు పూర్తి అవుతాయని, ఇక నుండి వివిధ రకాల పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్టకు,తమ వంతు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమంతు రెడ్డి,రమణయ్య,శరవణ, పోలెంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి,సునీల్ బాలు, వంశీ, పవన్, మోహన్, అనిల్, శ్రీను, బాలాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్లు, ఎమ్మెల్యే అభ్యర్థి థామస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం

ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కటిక పల్లి, మంగుంట పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ వారి సతీమణి శాంతి రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు మద్దతుగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీసీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేసే నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు హేమాద్రి యాదవ్, మాజీ సర్పంచ్ దీప వరదరాజులు, నాయకులు శేఖర్, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జన్మదిన వేడుకల్లో తిరుమలరెడ్డి

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల్ నందు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ నాయకులు కృషి చేయాలని తిరుమలరెడ్డి పిలుపునిచ్చారు. భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ చౌదరి, ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి,నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, జెడి జగన్ రాయల్, రామిరెడ్డి,రావిళ్ళ గిరిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు జవ్వాది ప్రకాష్ యాదవ్, రూప చంద్ర రాయల్, బండి విజయ్ కుమార్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, మధుసూదన్ రాయల్, చిరంజీవి, రవి, హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

చంద్రబాబు జన్మదిన వేడుకల్లో బొజ్జల రుచిత రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల రిషితా రెడ్డి హాజరయ్యారు. నారా చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి బొజ్జల రిషిత రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన యువత

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి పలువురు యువకులు శనివారం జనసేన పార్టీలో చేరారు. కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేత నరేష్ యువకులకు పార్టీ కండువాతో స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి జనసేన పార్టీలో చేరుతున్నట్లు యువకులు పేర్కొన్నారు. కూటమి ఉమ్మడి అభ్యర్థి నారా చంద్రబాబు నాయుడు ను కుప్పంలో లక్ష మెజార్టీతో గెలిపించుకునేందుకు తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామని నరేష్ తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కండిగ గ్రామస్తుల ధర్నా

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: తొట్టంబేడు మండలం చిలకా వారి కండ్రిక గ్రామస్తులు గత రెండు నెలలుగా విద్యుత్ సమస్య నెలకొన్నదని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. తొట్టంబేడు ఏఈకి, ఏడికి సమస్యను పలుమార్లు వినిపించుకున్న పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు శనివారం విద్యుత్ కార్యాలయం కి గేట్లు వేసి శ్రీకాళహస్తి- తడ ప్రధాన రోడ్డు మార్గంలో బయటాయించారు. రెండు నెలలుగా లో వాల్టేజ్ తో నానా అవస్థలు పడుతున్నామన్నారు. రైస్ మిల్లు ఓనర్లు సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్న అధికారులు మా గ్రామం వైపు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. రోడ్డుపై ట్రాఫిక్ ఎక్కువ అవ్వడంతో టూటౌన్ సిఐ రారాజు సంఘటన స్థలానికి చేరుకుని కరెంటు అధికారుల్ని పిలిపించి గ్రామస్తుల సమస్యలను గ్రామస్తులతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ హామీ ఇచ్చారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు శనివారం 44వ డివిజన్ సుందరయ్య నగంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 35 డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు విచ్చేసి కేక్ కట్‌చేసి చంద్రబాబు జైజై అంటూ నినాదాలు చేస్తూ పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు ప్రపంచ దేశాల్లో ఒక మహోన్నతమైన వ్యక్తిని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో చంద్రబాబు చెరగని ముద్ర వేశారన్నారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శంకర్, వెంకటముని, ఉదయ్, ధనంజయ, సుజాత, వాణి, రమేష్, మల్లికార్జున్, సుధాకర్ పాల్గొన్నారు.

టీడీపీ రావాలి.. రాష్ట్ర ప్రజలు బాగుపడాలి : నెలవల

- రావులపాడులో నెలవలకి జన నీరాజనం
- ఘనంగా బాబు జన్మదిన వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేనాటి
- నెలవలకి బ్రహ్మంరథం పట్టిన గ్రామస్తులు

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు బాగుపడతారని సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని రావులపాడు పంచాయతీ నందు స్థానిక నాయకులు కె.వి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ శ్రీకి గ్రామస్తులు కర్పూర హరతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీని అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడేదానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి పంచుతూ చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళీకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండల టీడీపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, బీజేపీ మండల అధ్యక్షులు గోగుతోట్టి మురళి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు, నాయకులు పేరం రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, వట్టికుండల శేఖర్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, సిద్ధలయ్య నాయుడు, కందమూడి శివకుమార్, హరి నాయుడు, యుగంధర్, పాలచూరు నరేంద్ర యాదవ్, స్థానిక నాయకులు మోహన్ నాయుడు, గంగా బత్తిన రామకృష్ణయ్య, రాపూరు పరుశురాం, మారాబత్తిన గురవయ్య, బాలరాజు, ఆరూరు సుబ్రహ్మణ్యం, వేలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడోవ రోజు నామినేషన్లు నిల్

కుప్పం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కుప్పం అసెంబ్లీ నియోజక వర్గానికి 20వ తేదీ ఎవరు నామినేషన్లు దాఖలు చేయలేదని... ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్లను స్వీకరిస్తుండగా 19వ తేదీన టిడిపి అధినేత చంద్రబాబు తరపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఒక్క చంద్రబాబు మినహా మరెవ్వరు ఇప్పటి వరకు నామినేషన్లు వెయ్యలేదు.

ఆరణి గెలుపు నకు కుటుంబం ప్రచారం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరణి సతీమణి సత్యవతి వైకుంటపురంలోని ఉద్యానవనం పార్కులో వాకర్స్ తో మమేకమై కరపత్రాలు పంచుతూ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. మడమతిప్పం మాట తప్పమని ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం కావాలా, చెప్పిన హామీల కంటే మించి సంక్షేమానందించే ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపేందుకు అరణి శ్రీనివాసులు సిద్ధంగా ఉన్నారని, పవన్ ఆశయాలను తిరుపతిలో కొనసాగాలంటే శ్రీనివాసులతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం వాకర్స్ సభ్యులకు గాజు గ్లాస్ గుర్తుపై అవగాహన కల్పించి ఓటు వేసి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్, బెల్లంకొండ సురేష్ , హరి పాల్గొన్నారు.

వరదయ్యపాలెం ఎంపీడీఓగా మహబూబ్

వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కడప జిల్లా చాపాడు మండలం ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తూ ఉన్న మహబూబ్ బీ,ఎన్నికల బదిలీలో భాగంగా శనివారం వరదయ్యపాలెం మండలం ఎంపీడీఓగా మహబూబ్ బాధ్యతలు స్వీకరించారు.వీరికి మండల పరిషత్ అధికార సిబ్బంది సాధార స్వాగతం పలికారు.

పుట్టినరోజునాడు చెబుతున్నా..
ఏపీని నెంబర్ వన్ చేసి చూపిస్తా...

అవకాశం ఇవ్వండి

- సత్యవేడు సభలో చంద్రబాబు

సత్యవేడు, మేజర్‌న్యూస్: పుట్టినరోజు నాడు చెబుతున్నా.. ఏపీని నెంబర్ వన్ చేసి చూపిస్తా అవకాశం ఇవ్వండి అని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం సత్యవేడు గడియారం స్తంభం వద్ద టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఊహించిన దానికంటే పెద్ద సంఖ్య లో ప్రజలు సభకు హాజరయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూ లంకు సైకిల్ గుర్తుపై, తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీ అందిం చాలని ప్రజలను చంద్ర బాబు కోరారు. మాజీ ఎమ్మెల్యే హేమలత, రాజశేఖర్ టీడీపీకి సేవలు చేశారని,వారికి సముచిత స్థానం కల్పిస్తా మని హామీ ఇచ్చారు. టీడీపీ,జనసేన,బీజేపీ, ఎంఆర్పిఎస్ అందరూ కలసి కట్టుగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. లేదంటే రాష్ట్రం చాలా ఇబ్బందులు ఎదుర్కొవాలసి వస్తుందని చంద్రబాబు అన్నారు.పక్క రాష్ట్రముతో పోల్చుకుంటే ధరల పరిస్థితి అర్థం అవు తుందన్నారు. మద్యం అమ్మ కాలు గురించి ప్రస్తావిస్తూ రకరకాల బ్రాండ్‌లతో, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఇచ్చే ఇంటిస్థలాలు జీవనం సాగించలేని చోట, వసతులు లేని చోట ఇచ్చి పేదలను ఇబ్బందికి గురి చేశారన్నారు. విద్యుత్ చార్జీలు పెం చిన ఘనత ప్రస్తుత ప్రభు త్వందే అన్నారు. సత్యవేడు గడియారం సాక్షిగా చెపుతున్నా అంటూ అభివృద్ధిలో సత్యవేడు ముందంజలో నిలిపే భాద్యత తీసుకుంటానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామిగా నిలబెట్టి, తన జన్మకు సార్థకత చేసుకుంటానని, ఈ భూమిపై పుట్టిన నేను నిరంతరం దేవుడి ఇచ్చిన తెలివితేటలతో అభి వృద్ధి సంక్షేమము కోసం కృషి చేస్తు ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచి ఉంటానని అన్నారు. ప్రస్తుతము ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితిని పూస గుచ్చినట్టు తెలియజేసారు. సత్యవేడులో పుంగనూరు పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఇలాగే వదిలేస్తే ఆగడాలు శృతి మించుతుందని, వైకాపాకు, ఆ పార్టీ నాయకులకు మీ ఓటుతో ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తా

- చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు శనివారం బీవీ రెడ్డి కాలనీ నందు గల గురజాల జగన్మోహన్ తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ముస్లిం మైనారిటీల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంసి విజ యానంద రెడ్డి అక్రమార్కుడనని అతడే ఎన్నికల నామినేషన్ పత్రాల తో పాటు అఫిడవిట్ సమర్పించాడని తెలిపారు. చిత్తూరు ప్రజలు అక్రమార్కులకు అవకాశం ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు నగరం లో ముస్లింలను అడ్డుపెట్టుకుని అక్రమ వ్యాపారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి చిత్తూరు నగరంలో గురజాల మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తానని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక ముస్లింలు ప్రార్థనలు చేసుకునే ఈద్గా నిర్మాణం కోసం ఐదు ఎకరాలు, షాదీమహాల్ నిర్మాణం కోసం మరో 2 ఎకరాల భూమి తన జిజేఎం ట్రస్ట్ ద్వారా కొనుగోలు చేసి అందజేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా మని వెల్లడించారు. చిత్తూరు నగరాన్ని తన రౌడీయిజంతో అక్రమ వ్యాపారాలకు అడ్డగా వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్చేసాడని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ఆరోపించారు. అక్రమంగా ఇసుక, మద్యం, లాటరీ లాంటి చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్న వైస పీ అభ్యర్థికి ఓట్లు వేస్తే చిత్తూరు సర్వనాశన మవుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నగరంలోని గులింగ్స్ పేట, మిట్టూరు ప్రాంతాలకి చెందిన పలువురు ముస్లింలు మాజీ ఎమ్మెల్యే సికేబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే గుడిపాల మండలంలోని వేంగ మాంబాపురం గ్రామానికి చెందిన 17 వైసిపీ కుటుంబాలు గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్బా నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గం గాధరం, టీడీపి అభిమాని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. గుడిపాల మండలంలో వస్తున్న బెంగళూరు చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే వద్ద టీడీపీ అధికారంలోకి రాగానే ఇండస్ట్రియల్ కారిడర్ నిర్మాణం చేసి ముస్లిం యువతకు 25 శాతం మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని మైనారిటీలకు వాగ్దానం చేసారు. నగర పాలక స్థానిక సంస్థలలో ముస్లింలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు వీడాలని అన్నారు. తాము ఇళ్ళలో లేనప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గోపి ఎలాంటి నోటీసులు లేకుండా ఇద్దరు పోలీసులను ఇంట్లోకి తీసుకొచ్చి హడావుడి చేశాడని మండి పడ్డారు. న్యాయబద్ధంగా విధులు చెయ్యాలని కోరారు. అనంతరం చిత్తూరు నగరం లోని గూలింగ్స్ పేట, మిట్టూరుకు చెందిన కాంగ్రెస్ నేతలు షంషీర్, షేర్ అలీ, కుయా, మహ్మద్ గౌస్, గౌస్ భాష, మిట్టూరు అత్తు, సులేమాన్, అజాద్ లు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ల సమక్షంలో టిడిపి కండువాలు వేసుకుని టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేతలు మాట్లాడుతూ వైసిపి పాలనలో ముస్లింలకు ఒరిగింది శూన్యమని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ముస్లిం మైనారిటీల సంక్షేమానికి నిధులు వెల్లు వెత్తుతాయని, చిత్తూరు ఎమ్మెల్యేగా గురజాల జగన్మోహన్ ను భారీ మెజారిటీతో గెలుపించు కుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు అతుబాయ్, అన్సర్, జాఫర్, షరీఫ్, జిలానీ, నవాజ్, ఆరిఫ్, ఫైరోజ్, హకీమ్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, కూటమి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో వైసిపి పార్టీని టీడీపీ కండువా కప్పుకున్న మైనారిటీ నాయకులు

జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఫోన్ చేసి ఎన్నికల ఫిర్యాదులు తెలపండి : కలెక్టర్

తిరుపతి మేజర్‌న్యూస్: జిల్లాలో వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లను జిల్లా యంత్రాం గం ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థుల ఖర్చులకు సంబం ధించిన ఫిర్యాదులను ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. వ్యయ పరి శీలకుల ఫోన్ నెంబర్లు: 23 తిరుపతి (ఎస్.సి) పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ సెల్ నంబర్: 9032666742 (166 – చంద్రగిరి, 167 – తిరుపతి, 168 – శ్రీకాళహస్తి, 169– సత్యవేడు (ఎస్.సి) నియోజకవర్గాలకు) వ్యయ పరిశీల కులు వి.జి శేషాద్రి సెల్ నంబర్: 6281870 157 (120– గూడూరు (ఎస్.సి.) అసెంబ్లీ, 121 సూళ్ళూరుపేట (ఎస్.సి.) అసెంబ్లీ, 122 – వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు) వ్యయ పరిశీలకులు మీను ఓలా సెల్ నంబర్: 9912340492. అదేవిధంగా ఓటరుకు సంబంధించిన, ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సహాయం కొరకు, ఫిర్యాదుకు లిఓటర్ హెల్ప్ లైన్ 1950, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నంబర్ 08772236007/ 07382700300కి ఫోన్ చేసి సంప్రదించగల రని కలెక్టర్ వెల్లడించారు.

మూడోవ రోజు నామినేషన్లు నిల్

కుప్పం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కుప్పం అసెంబ్లీ నియోజక వర్గానికి 20వ తేదీ ఎవరు నామినేషన్లు దాఖలు చేయలేదని... ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్లను స్వీకరిస్తుండగా 19వ తేదీన టిడిపి అధినేత చంద్రబాబు తరపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఒక్క చంద్రబాబు మినహా మరెవ్వరు ఇప్పటి వరకు నామినేషన్లు వెయ్యలేదు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

11 మంది వాలంటీర్లు రాజీనామా

చిట్టమూరు మేజర్ న్యూస్...మండల కేంద్రమైన చిట్టమూరుకు చెందిన 11 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు. శనివారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో నాగరాజుకు అందజేసినట్లు తెలిపారు.ప్రజా సేవ చేస్తున్న వాలంటీర్లపై నిందలు మోపి, అవమానకరంగా మాట్లాడుతున్న చంద్రబాబు కూటమి కుట్రలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు,ఒంటరి పోరు చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి తోడుగా,వైయస్సార్ సిపి గూడూరు అభ్యర్థి అభ్యర్థి మేరుగ ముంలీధర్ గెలుపుకు కృషి చేస్తామని కూడా ప్రకటనలో తెలియజేశారు.

డి ఐ ఓ ఆకస్మిక మృతి...

దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-సూళ్లూరుపేట వాస్తవ్యులు తొగరాముడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి. కారిగా విధులు నిర్వర్తించి, పుట్టపర్తి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ వార్త విన్న సులూరుపేట నియో జకవర్గ, నెల్లూరు జిల్లాలోని ఆయనతో సంబంధాలు ఉన్న వైద్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోనాయుడుపేట, తొగరాముడి, తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎన్నో ఏళ్లుగా వైద్య వృత్తిలో కొనసాగారు. పదోన్నతి పై ఏడాది క్రితం పుట్టపర్తి జిల్లా ఇమినైజేషన్ అధికారిగా విధుల్లో చేరి అధికారిక కొనసాగుతున్నారు. ఒక్కసారిగా ఛాతిలో నొప్పి రావడం, సమయానికి సరైన వైద్యం పొందలేక కుప్పకూలి పడిపోయి ప్రాణాలు విడిచినట్టు పుట్టపర్తి సిబ్బంది సమాచారం గా ఉంది. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. బంధుమిత్రులు, స్నేహితులు, సన్నిహితులు, పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య సిబ్బంది సంతాపం తెలియజేశారు

ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం... జనసేన

గూడూరు, మేజర్న్యూస్..వైసీపీని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిల్లకూరు లోని మిక్స్ డ్ కాలనిలో శనివారం ఎన్డిఏ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బాధ్యతాయుత సిఎం పదవిలో ఉండి పవన్ క ళ్యాణ్ ను వ్యక్తిగత దూషణ చేస్తున్న కోడ్ ను ఉల్లంఘించిన జగన్ పై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తున్న జగన్ ను ప్రజలు అవహించుకుంటున్నారన్నారు. %చీణా% కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తు, ఎంపీ అభ్యర్థి వర ప్రసాద్ కు కమలం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, సాయి, తిరుపాల్, సచ్చల శ్రీను, వెంకటేశ్వర్లు, అక్బర్, క్రాంతికుమార్, వేణు, శ్రీనాథ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా బేరిపేట వీధిలో ఎన్నికల ప్రచారం

నాయుడుపేట, మేజర్ న్యూస్ ... సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలుపే ధ్యేయంగా తిరుపతి జిల్లా యువజన కార్యదర్శి బావన్, మాజీ కౌన్సిలర్ కళచంద్ర , నాయుడుపేట క్రిస్టియన్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ప్రైసన్ స్థానిక వైసీపీ నాయకులతో కలిసి శనివారం. నాయుడుపేట మున్సిపాలిటీ లోని బేరిపేట సచివాలయం పరిధిలో సూళూరుపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాయుడుపేట మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి పథకాల అమలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య,అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపి ంచా లని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు ,రవి.సయ్యద్ ఇస్మాయిల్. జిలాని. షేక్ హిస్తాద్. పలు వురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిమ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు

మహిళల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం : గురజాల ప్రతిమ

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:టీడీపీ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నగరం లోని స్థానిక 17, 18 డివిజన్ల పరిధిలోని మసీదుమిట్ట, మంగళ వీధి, పగడమాను వీధి, బ్రాహ్మణ వీధి, చెరువు వీధి, ఓటిచెరువు, గిరింపేట ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గు రజాల ప్రతిమ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీని వాసులు, ఓబీసీ మొర్చా ఉపాధ్యక్షుడు దొరబాబు టిడిపి, జనసేన నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురజాల ప్రతిమ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తా రకరామారావు దేనిని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ ప థకాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చె ం దాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్య మవుతుందని అన్నారు. మే 13న జరిగే ఎన్ని కల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపి ంచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి, ని యోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాణి, నగర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, వార్డు ఇంచార్జిలు నంద కుమార్, గోపి, కిషోర్, జయరాజ్, ప్రభాకర్ నాయుడు, విశ్వనాథ్, నేతలు నాగలక్ష్మి, లీల, చలపతి, బీజేపీ వార్డు ఇంచార్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం నారా చంద్రబాబు నాయుడు - ఎస్సీవి నాయుడు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:నారా చంద్రబాబు నాయుడు జన్మదినం వేడుకలను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు యస్. సివి నాయుడు ఘనంగా నిర్వహించారు. జై టిడిపి, జై చంద్రబాబు నాయుడు, జై యస్.సి.వి నాయుడు నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు యస్.సివి నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యస్. సి వి నాయుడు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుచరులుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని, రాబోయే ఎలక్షన్ లో టిడిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి, పుట్టినరోజు కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, జై టిడిపి, జై చంద్రబాబు నాయుడు, జై యస్.సివి నాయుడు అంటూ నినాదాలు చేసారు. అనంతరం కేక్ కట్ చేసిన యస్.సివి నాయుడు నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. తదనంతరం మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజన్ గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:టీడీపీ జాతీయ అధ్యక్షుడు అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన నాయకుడని చిత్తూరు జిల్లా ఉమ్మడి పార్టీల ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గు మల్ల ప్రసాదరావు, గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, జిల్లా అధ్యక్షుడు సి అర్ రాజన్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, కాజురు బాలాజీలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ నేతలు రావిళ్ళ మాధవ నాయుడు, వైవీ రాజేశ్వరి, సీఎంటి త్యాగరాజన్, రాజశేఖర్ నాయుడు, వెంకటేష్ యాదవ్, సబ్రి, రాణి, వరలక్ష్మి, వంశీప్రియ, ప్రియ, దుర్గ, టిడిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డి గెలుపు కొరకు 101 కొబ్బరికాయలు కొట్టిన-ఎంజి రెడ్డి

రేణిగుంట, మేజర్ న్యూస్:జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీ కాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందాలని రేణిగుంట తెలుగుదేశం నాయకులు పట్టణంలోని నడివీధి గంగమ్మ పాదాల వద్ద ఒక కొబ్బరికాయలు కొట్టి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, డి పుష్ప నాదం, కొరియర్ రవి, క్లస్టర్ ఇంచార్జ్ శివయ్య నాయుడు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రచారం కోసం డిజిటల్ క్యాంపెయిన్ వెహికల్స్ ప్రారంభించిన కిలివేటి

నాయుడుపేట (మేజర్ న్యూస్):సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా తన ప్రచారం కోసం ఎల్ఈడి డిజిటల్ క్యాంపెన్ వెహికల్స్ ను శనివారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా డిజిటల్ క్యాంపెన్ ద్వారా జగన్ సంక్షేమం%ద%అభివృద్ధి ప్రజలు కి మరింత చేరువ చేసే చేర్చే క్రమంలో ఈ రోజు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారు రెండు ఎల్ ఈ డి డిజిటల్ క్యాంపెన్ వెహికిల్స్ ను ఆయన చేతులు మీద ప్రారంబించారు, ఈ రెండు వెహికిల్స్ ఒక్కటి నాయుడుపేట కి ఒక్కటి సూళ్లూరుపేట కి అందుబాటు లో ఉంటుంది, ఈ వెహికల్స్ అందుబాటులో కి తీసుకొని రావడం లో సహకరించిన ఎన్నారై ఐటీ వింగ్ హెడ్ ముని శేఖర్ రెడ్డి ని శాలువ కప్పి తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఎగరవేయడమే మన అజెండా

చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఫస్ట్ కుటుంబ సభ్యులు నెక్స్....74 కేజీల కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపిన భువనేశ్వరి

అన్న క్యాంటీన్లో అన్నదానం నిర్వహించిన భువనేశ్వరి

కుప్పం, మేజర్ న్యూస్:కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో నారా భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. భువనేశ్వరి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టీడీపీ జెండా గురురవేయడమే మన అజెండా అని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీకి అత్యధిక ఓట్లు వచ్చే బూత్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున పాంశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడమే మనందరి అజెండాగా ముందుకు సాగాలని... నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి సీనియర్ నేతలతో నారా భువనేశ్వరి సమావేశం అయ్యారు. నేతల మధ్య భిన్న అభిప్రాయాలు ఉంటాయని అయితే కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పనిచేయాలని రానున్న ఎన్నికల్లో చంద్రబాబును కుప్పంలో లక్ష్య మెజార్టీతో గెలిపించుకుని ముఖ్యమంత్రి చేసేందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు.

చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఫస్ట్ కుటుంబ సభ్యులు నెక్స్...చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు ప్రజలకు మంచి చేయాలని నిరంతరం పనిచేశారని చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఫస్ట్ కుటుంబ సభ్యులు నెక్స్ట్ అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పంలో శనివారం ముస్లిం మహిళలతో నారా భువనేశ్వరి సమావేశం అయ్యారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలతో పాటు సంస్కరణలు తీసుకువచ్చారని ముస్లిం మైనార్టీలు టిడిపికి అండగా ఉండే ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

74 కేజీల కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపిన భువనేశ్వరి...టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా కుప్పం మున్సిపాలిటీలోని కదిరి నరసింహస్వామి ఆలయంలో నారా భువనేశ్వరి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని అర్చకులు దీవించారు. అనంతరం 74 కేజీల కేక్ కోసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాజ్ కుమార్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లో అన్నదానం నిర్వహించిన భువనేశ్వరి...కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్‌లో శనివారం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కోసి పంచి పెట్టారు. ఎన్ని అవాంతరాలు ఏర్పడినా అన్న క్యాంటీన్ కొనసాగిస్తున్న నిర్వాహకుడి బీఎంకే రవిచంద్రను భువనేశ్వరి అభినందించారు.

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు కు ఘనంగా జన్మదిన వేడుకలు

చౌడేపల్లి, మేజర్‌న్యూస్:నీతి నిజాయితీలకు మారుపేరుగా రాజకీయాలు చేయడంలో నిక్కార్చైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాన్ని మరల గాడిలో పెట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు ఒక్కడికే సాధ్యమవుతుందని ఆయన అన్నారు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేగా చల్లా రామచంద్రారెడ్డిని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండూరు శ్రీధర్ రాజు బోయ కొండ సుబ్బు శంకర్ రాజు ఆదినారాయణ దాదేపల్లి గని చంగల్ రాయుడు వెంకటరమణ సోమశేఖర్ భాజపా నాయకులు చిన్ని ఘుండోడి ప్రవీణ్ వినోద్ కుమార్ రెడ్డి తెలుగుదేశం జనసేన భాజపా నాయకులు, పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి విజయంతో తిరుపతి అభివృద్ధి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతో తిరుపతి అభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా ఐటీ హబ్, ఉపాఉపాధి కోసం పరిశ్రమలు స్థాపనకు కృషి చేస్తామని తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రజలను కోరారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అక్రమాలకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. ప్రచారంలో భాగంగా శనివారం 21,22 డివిజన్లలో సాయంత్రం 19, 20 డివిజన్ల లో టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ సురా సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఎస్వీ నగర్ లో ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి కార్యకర్తలు...నాయకులకు తినిపించారు. చంద్రబాబు నాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆధ్యాత్మిక నగరంగానే కాకుండా చదువుల నగరంగా ఉన్న తిరుపతిని ఉపాధి కల్పనా కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తండ్రీ కొడుకులైన భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలు సొంత ఆస్తులను పెంచుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరులో న్యాయం వైపు ఉన్న ఎన్డీఏ కూటమి ని గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయడంతోపాటు పార్లమెంటుకు బిజేపి ఎన్నికల గుర్తైన కమలంపై ఓటు వేసి వరప్రసాద్ గారిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కోదూరు బాలసుబ్రమణ్యం, ఆర్సీ మునికృష్ణ, చినబాబు, పాటకం వెంకటేష్, మహేష్ యాదవ్, బిజేపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, అజయ్ కుమార్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్, జనసేన నాయకులు లక్ష్మీపతి రాయల్, ఆకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కండక్టర్ మృతి

పెళ్లకూరు, మేజర్‌న్యూస్:

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళా బస్సు కండక్టర్ మృతి చెందిన ఘటన మండలంలోని చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న బైక్ ను అదే మార్గంలో వెనక నుండి వస్తున్న కార్బన్ డై యాక్సిడ్ ట్యాంకర్ లారీ ముందు ఉన్న బైక్ ను ఢీ కొట్టింది.దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ రోడ్డు పై పడడంతో వెనుక వస్తున్న లారీ ఆమెపై దూసుకొని వెళ్ళింది.దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన మహిళది నాయుడుపేట మండలం జువ్వలిపాలెం గ్రామానికి చెందిన వారని, ఆమె శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో బస్సు కండక్టర్‌గా విధులు నిర్వహిస్తు ఉండే వారని వారు తెలిపారు.దీంతో ఎస్సై కె శ్రీకాంత్ కేసు నమోదు చేస్తున్నామని వారు తెలిపారు.

బూటకపు మాటలతో కూటమికి భంగపాటు తప్పదు

అభివృద్ధి అరాధ్యుడు అభినయరెడ్డికి ప్రజా విజయం తథ్యం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ....అధికార కాంక్షతో అలివికాని హామీలు గుప్పించి బూటకపు మాటలతో మరో మారు ప్రజల్ని మోసం చేసే కుట్రకు పాల్పడుతున్న కూటమి నేతలకు రానున్న ఎన్నికల్లో ప్రజల చేభంగపాటు తప్పదని బలిజ జేఏసీ కన్వీనర్, వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి నీలం బాలాజీ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గతంలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చక తాము ప్రకటించిన ఎన్నికల మ్యానిపెస్టోను బుట్టదాఖలు చేసిన చరిత్ర టీడీపీదేనన్నారు. ఆదరించి అధికారం కల్పించిన అశేష ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రకటించిన మ్యానిఫెస్టోను 98 శాతం అమలు చేయడమే కాక సంక్షేమ ఫలాలతో ప్రజల అభ్యునతికి బాటలు వేసి చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. డెప్యూటీ మేయర్ అత్యంత నేర్పరితనంతో తిరుపతి అభివృద్ధికి బాటలు వేసి ప్రజల ఆదరణ అందుకున్న జననాయకుడు భూమన అభినయరెడ్డి అని తెలిపారు. భూమన అభినయరెడ్డి చేసిన అభివృద్ధిని కళ్లారా చూసిన ప్రజలు మరింత అభివృద్ధిని కాంక్షిస్తూ రానున్న ఎన్నికల్లో భూమన అభినయరెడ్డికి వెన్నంటి నిలిచి ఆయనకు విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి నేతల రాజకీయ కుట్రలు, భూమన అభినయరెడ్డి విజయాన్ని అడుకోలేవని తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ లోని ఎంసిఎంసి కంట్రోల్ రూం ను

పరిశీలించిన ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు

తిరుపతి మేజర్ న్యూస్ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్నికల ఎంసిఎంసి కంట్రోల్ రూం ను శుక్రవారం జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు విజి శేషాద్రి, మీను ఓల పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా, ప్రింట్ మీడియా నందు వస్తున్న ప్రకటనలను, పెయిడ్ న్యూస్ లను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అని ఆరా తీసి పలు సూచనలు చేశారు. మీడియా నోడల్ అధికారి మరియు ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ బాల కొండయ్య వివరిస్తూ పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని వివరించారు. వీటికి సంబందించిన రిపోర్టులను రోజువారీగా సంబంధిత ఆర్.ఓ., ఎక్స్పెండి చర్ నోడల్ అధికారి వారికి పంపుతున్నామని వివరించారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు సంబంధించి పెయిడ్ న్యూస్ ను పత్రికలలో, 247 టెలివిజన్ లలో మరియు సోషల్ మీడియాలో పరిశీలించడం జరుగుతోందని, అభ్యర్థులకు సంబంధించి గుర్తించిన ప్రకటనల, పెయిడ్ న్యూస్ వ్యయాలను నిర్ధారిత రేట్ల ప్రకారం జమ చేసే విధంగా సంబందిత రిపోర్టులు పంపడం జరుగుతోందని తెలిపారు. అంతే కాకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి సంబంధిత ఎంసిసి అధికారులకు పంపడం జరుగుతోందని తెలిపారు. అభ్యర్థుల ప్రచారాలకు, ప్రకటనలకు వాడే కంటెంట్ నకు ముందస్తు అనుమతి (ప్రీ సర్టిఫికేషన్) కోసం వచ్చిన ధరఖాస్తులను ఎంసిఎంసి కమిటీ పరిశీలించి ఎంసిసి ఉల్లంఘనలు లేకుండా ఉంటే 48 గంటల లోపల జిల్లా ఎన్నికల అధికారి గారి ఆమోదంతో అనుమతులు ఇవ్వడం జరుగుతోందని వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజినల్ పి.ఆర్.ఓ. ఈశ్వరమ్మ, ఐ అండ్ పిఆర్ సిబ్బంది, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సిబ్బంది ఉన్నారు.

టీడీపి రావాలి రాష్ట్ర ప్రజలు బాగుపడాలి : నెలవల

రావులపాడులో నెలవలకి జన నీరాజనం.... ఘనంగా బాబు జన్మదిన వేడుకలు....
ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేనాటి... నెలవలకి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

పెళ్లకూరు, మేజర్‌న్యూస్:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు బాగుపడతారని సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని రావులపాడు పంచాయతీ నందు స్థానిక నాయకులు కె.వి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ శ్రీకి గ్రామస్తులు కర్పూర హరతులతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీని అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడేదానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి పంచుతూ చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళీకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండల టీడీపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, బీజేపీ మండల అధ్యక్షులు గోగుతోట్టి మురళి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు, నాయకులు పేరం రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, వట్టికుండల శేఖర్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు, కందమూడి శివకుమార్ , హరి నాయుడు, యుగంధర్, పాలచూరు నరేంద్ర యాదవ్ , స్థానిక నాయకులు మోహన్ నాయుడు, గంగా బత్తిన రామకృష్ణయ్య, రాపూరు పరుశురాం, మారాబత్తిన గురవయ్య, బాలరాజు, ఆరూరు సుబ్రహ్మణ్యం, వేలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో నగర సంకీర్తన

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:శ్రీవారికి అత్యంత ప్రీతిపరతమైన శనివారం నాడు నగర సంకీర్తన మండల సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గోవిందరాజు స్వామి ఆలయ మాడా వీధులలో అత్యంత భక్తి ప్రపత్తులతో నగర సంకీర్తన శనివారం చేపట్టారు. తిరుపతి నగరంలో గోవిందరాజు స్వామి ఆలయం ఏర్పాటు తర్వాత భగవత్ రామానుజాచార్యులు ప్రతిరోజు నగర సంకీర్తనకు సంకల్పించారు. అటు తర్వాత కాలక్రమేన నగర సంకీర్తన మరుగున పడింది. ఈ నేపథ్యంలో గత ఆరు నెలలుగా స్థానికులతో గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలి ఏర్పాటు చేసి భజన కళాకారులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి ప్రతి శనివారం గోవిందరాజస్వామి ఆలయ మాడవీధుల్లో నగర సంకీర్తన ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం ఉదయం ఐదు గంటలకు దాదాపు 80 మంది భజన మండలి కళాకారులు సాంప్రదాయ దుస్తులతో తప్పేట తాళాలతో గోవింద నామ సంకీర్తన చేస్తూ మాడవీధుల్లో గాన గోష్టి నిర్వహించారు. స్థానిక ప్రజలు భక్తులు పరవశించిపోయారు. ముక్తి మార్గానికి దైవ నామస్మరణ లేక కీర్తన సులువైన మార్గమని భజన మండలి కళాకారులు అన్నారు. అనంతరం భక్తులకు టిటిడి పూర్వపు ఏఈఓ సామాను ఉదయ్ భాస్కర్ రెడ్డి, రమేష్, విక్రమ్ స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు వాసు రెడ్డి, గుండాల గోపీనాథ్, పొన్నాల జేజిరెడ్డి, అన్నూరు మునిరత్నం ఆచారి, మునినాథ రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపాల ఆచారి, శంబోలా హరినాథ్, కొండే చెంగారెడ్డి, ధనమ్మ, సుశీల ,జయమ్మ, పవిత్ర, మణికుమారి, ధనమ్మ, పద్మావతి, జయబాయి, శాంతమ్మ ఉమా పాల్గొన్నారు.

టీడీపీ,జనసేనలో చేరిన గంగవరం మండలం వైకాపా నేతలు

గంగవరం మేజర్ న్యూస్

మండలానికి చెందిన పలువురు వైకాపా నేతలు శనివారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి, జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆమేరకు గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర గౌడ్ ఆధ్వర్యంలో కలగటూరు పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో వైకాపా నేతలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. పార్టీలో చేరిన వారిలో కలగటూరు పంచాయతీకి చెందిన ఎన్. వెంకటేష్, మధు,భాస్కర్, లక్ష్మీనారాయణ, దొరబాబు, మారుతి, లోకేష్,హరీష్, నాగరాజు,భాను ప్రకాష్, జావీద్ బాష, దౌలత్ భాష, బావాజాన్, బాలాజీ రెడ్డి, నాగరాజ రెడ్డి, జయశంకర్, వి.నాగరాజు, సురేష్ లు ఉన్నారు.

పలువురు యువత జనసేనలో చేరిక

అదేవిధంగా జనసేన నియోజకవర్గ నాయకులు దిలీప్ ఆధ్వర్యంలో పలువురు యువత జనసేన పార్టీలో చేరగా మాజీ మంత్రి వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారిలో మనోజ్, మహేష్, చలపతి,మనోహర్, రెడ్డప్ప, శివమణి, రాజకుమార్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ శివా రెడ్డి, సర్దార్ భాష, రాజేందర్ రెడ్డి, గరట శివాజీ,లక్ష్మీనారాయణ, షబ్బీర్, మహేష్ తదితరులున్నారు.

బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి
టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం మండలంలోని కటికపల్లి, పిల్లి గుండ్లపల్లి మంగుట కొత్తపల్లి మిట్ట గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ అభివృద్ధిపై నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు టీం తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ- ఇది బాబు షూరిటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఏయే పథకాలు ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో వివరంగా తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్ల వెలుగు నిస్తుందన్నారు తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జి పొన్న యుగంధర్ రాజశేఖర్ నాయుడు వరదరాజులు భాస్కర్ నాయుడు సిద్దయ్య శెట్టి రావుల లోకేష్ కే యం రవి శేఖర్ వేమన నాయుడు సూరి రెడ్డి బలగాల బాబు నాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 జ న్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఈశ్వర ఆలయం నందు దీపారాధన సమయంలో వారి పేరు మీద ప్ర త్యేక పూజలను తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి రెడ్డి నిర్వహించారు, గురువారెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కా ర్యక్రమాలను తీసుకొచ్చి స్వర్ణాంధ్ర నిర్మాతగా సైబ రాబాద్ సృష్టికర్తగా అమరావతి నిర్మాణకర్తగా మరి ఎన్నో తీసుకువచ్చిన దార్శనికుడు చంద్రబాబు నా యుడు అన్నారు చంద్రబాబు నాయుడు ఆ యొక్క శ్రీ కాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూన ఆశీస్సులతో ఆయు రారోగ్యాలతో ఉండి రాష్ట్రం కోసం మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రేపు రాబోవు 13వ తారీకు ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకున్నామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవి, పార్టీ నాయకులు పేట బాలాజీ, దొరై రాజ్ రెడ్డి, రాఘవుల, యాదవ్, శివ ముదిరాజ్, ఈశ్వర్ రెడ్డి, మునిరెడ్డి, మహేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు,

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

కోట, మేజర్ న్యూస్...

అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శనివా రం అగ్నిమాపక శాఖ కేంద్రంలో నిర్వహించారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా అగ్నిమాపక అధికారి హరీష్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని 20 తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. వారం రోజులపాటు జరిగిన కార్యక్రమాలను తెలియజేస్తూ.. కార్యక్రమానికి విచ్చేసిన జడ్పీహెచ్ఎస్ 100 మంది బాలికలకు స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పరికరాలను గురించి వివరించి అగ్ని ప్రమాదాల మీద అవగాహన కల్పించడం జరిగింది. అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహించి, విజయవంతం చేసిన మా సిబ్బందికి, సహకరించిన వారందరికీ పేరుపేరునా అగ్నిమాపక శాఖ అధికారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసులు, నాగరాజు, నరసింహం, శ్రీహరి, దేశయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎంజీఎం స్కూల్ గ్రాడ్యుయేషన్ డేను విద్యార్థిని,విద్యార్థులు డ్యాన్సులు, ఫాన్సీ డ్రస్సులతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ స్కూల్‌కి వెళ్తున్న విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు వారి పిల్లలు విద్యా విధానం గురించి గొప్పగా మాట్లాడి అదేవిధంగా ఎంజీఎం స్కూల్ నందు ఇటు చదువులతో పాటు యాక్టివిటీస్ కూడా బాగా చేపిస్తున్నారని పేరెంట్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు కు చదువులతో పాటు యాక్టివిటీస్ కూడా చాలా అవసరమని ఈ యాక్టివిటీస్ ద్వారా మేధా సంపత్తి పెరిగి తద్వారా శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారిని టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామి వారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు.

శ్రీవారి దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ర రెడ్డి , మాజీ డీజీపి ఆర్ పి ఠాగూర్ ఐపీఎస్ , ఎలక్షన్ అబ్జర్వర్ అధికారి విజీ శేషాద్రి , తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి అమర్నాథ్ గౌడ్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్యే తల్లసాని శ్రీనివాస్ యాదవ్ : తిరుమల శ్రీవారినిబిఆర్ఎస్ ఎమ్మెల్యే తల్లసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటి సంయుక్తా మీనన్

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ నటి సంయుక్తా మీనన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందిం చగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల సంయుక్తా మీనన్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందన్నారు. నేను కోరుకున్న దానికన్నా శ్రీ వెంకటేశ్వర స్వామి చాలా మంచి లైఫ్ ఇచ్చారని తెలిపారు. శర్వానంద్ తో కలసి ఓ సినిమా నటిస్తున్నట్లు తెలిపారు. ఇక స్వయంభూ సినిమా చేస్తున్నానన్నారు.

ఘనంగా ప్రేరణ ఉత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కేంద్రీయ విద్యాలయం శనివారం జిల్లా స్థాయిలో ప్రేరణ ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి బాలాజీ హాజరై మాట్లాడారు. అపజయాలను విజయ సోపానాలుగా మలుచుకుని లక్ష్యాలను సాధించాలన్నారు. స్టేట్ అబ్జర్వర్ అపర్ణ మాట్లాడుతూ గుజరాత్‌లోని వాడ్‌నగర్‌లో జరిగే జాతీయస్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమానికి ఎంపిక కావడానికి కావలసిన విధివిధానాలను తెలియజేశారు. కేంద్రీయ విద్యాలయంలో రాష్ట్ర పాఠశాలల అనుసంధానం చేయబడి కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వాన్ని ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశం యొక్క సమగ్రతకు పాటుపడాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య తెలియజేశారు. వివిధ దశలలో విద్యార్థులను స్క్రీనింగ్ చేసి జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిని

గుజరాత్‌లోని వ్యాడ్ నగర్ పాఠశాలకు అనుభవ పూర్వక అభ్యసన కార్యక్రమం నిమిత్తం, అక్కడి అమలవుతున్న వినూత్న కార్యక్రమాలు పరిశీలించేందుకు పంపనున్నట్లు తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన యువకిరణ్ నాయక్, కేంద్రీయ విద్యాలయం వన్‌కి చెందిన కుమారి అక్షయ గుజరాత్ కి ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాకాఖధికారి శేఖర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి.మధు డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంజీవయ్య గెలిపే ధ్యేయంగా ఒట్టూరు దంపతుల ఎన్నికల ప్రచారం

నాయుడుపేట మేజర్‌న్యూస్: సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలుపే ధ్యేయంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా దంపతులు వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి లతో కలిసి శనివారం మండలంలోని కల్లిపేడు, అయ్యప్పరెడ్డి పాలెం

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కల్లిపేడు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి పథకాల అమలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య,అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల ప్రలోభాలకు గురికాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి, వైసిపి నాయకులు సిద్ధారెడ్డి ప్రతాపరెడ్డి ,వైసీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లం చిట్టిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో ప్రతి ఇంటికి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించండి

: సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి

చిట్టమూరు మేజర్‌న్యూస్: ఐదేళ్లలో ప్రతి ఇంటికి మంచి చేసిన జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపి,ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని వైయస్సార్సీపి చిట్టమూరు మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు.శనివారం మండలంలోని మొలకలపూడి నుండి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన మండల నాయకత్వంతో కలిసి మొలకలపూడిలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ఇంటింటికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు.ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన వైయస్సార్సీపీని అడ్డుకునేందుకు కూటమి పేరుతో జరుగుతున్న కుట్రల్లో ఒంటరిగా ప్రజలనే నమ్ముకున్న జగనన్నను ఆదరించాలని అభ్యర్థించారు. జగనన్నను గెలిపిస్తే సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందుతాయి అన్న ఆయన పేదల అభివృద్ధికి మరిన్ని అవకాశాలుంటాయన్నారు.అంతకుముందు ప్రచార కార్యక్రమానికి

విచ్చేసిన నాయకులకు స్థానికులు మంగళహారతులు పట్టారు. జగన్మోహన్ రెడ్డికి తోడుగా వైఎస్ఆర్సీపీ అభ్యర్థి మేరుగ మురళి విజయానికి ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు గొట్టిపాటి రవీంద్రారెడ్డి,చింతంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి,సుంకర కృష్ణ యాదవ్,వంకా చెంచయ్య,దువ్వూరు గోపాల్ రెడ్డి, వాకాటి అశ్విన్ రెడ్డి,దేవారెడ్డి సుధాకర్ రెడ్డి,చెంచు పుట్టబాబు లతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: మండలం లోని చారాల గ్రామపంచాయతీ ఓదుల పేటలో వై.కా.పా ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్భముగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని,మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని, రైతుభరోసా, అమ్మఒడి,

అభివృద్ధిని చూసి పెద్దాయన్ను గెలిపిద్దాం

చే యూత, విద్యాదీవెన వంటి పథకాలు, అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కారణం జగనన్నే అని, ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల సుబ్రమణ్యం, రవికుమార్, జంగాల పల్లి వెంకట్రమణ,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, జంగాలపల్లి రవి, యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లటూరు సచివాలయ వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

గూడూరు రూరల్ మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి అక్కసుతో వాలంటీర్లను తొలగించమని వారికి సంబంధించిన వారితో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఆ పిర్యాదుకు స్పందించిన ఎన్నికల కమిషన్ సంక్షేమ పథకాలు వాలంటీర్లు అందజేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. మాకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లటూరు సచివాలయ పరిధిలో వైసిపి నాయకుడు దయాకర్ యాదవ్,సాయి యాదవ్ సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వడ్డెరలను బలి చేయటానికి గులకరాయి డ్రామా : కోనంగి శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న కోనంగి శ్రీరాములు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్: రానున్న ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన వైసిపిరాష్ట్ర ప్రజల దృష్టిని మార్చడానికి గులకరాయి డ్రామాకు తెరతీసి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన యువకులను బలి చేయడానికి సీఎం జగన్ పూనుకున్నారని తిరుపతి పార్లమెంటు వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కోనంగి శ్రీరాములు ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కోడి కత్తి రామ అడి శీను అనే వ్యక్తిని ఐదేళ్లుగా జైలులో ఉంచి హింసించారని, ఇప్పుడు వడ్డెర సామాజిక వర్గానికి చెందిన సతీష్ వేముల, దుర్గారావులపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు కుట్రకు తెరదీసిన సీఎం జగన్ కు వడ్డెర సామాజిక వర్గం మొత్తం మేల్కొని ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తమ్మిశెట్టి రమణ, దేరంగుల కుమార్, విజయ్ కుమార్, కోటకొండ నరేష్, బత్తుల బాలాజీ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదానం పరిశీలన

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వా హణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు దేవస్థానం నుంచే నిర్వహించబడు చున్న అన్న ప్రసాద వితరణ కేంద్రంలో పరిశీలించి భక్తులచే సంభాషించి సంబంధిత అధికారు లకు తగు సూచనలు చేశారు, రాహు కేతు పూజ మండపాలను తనిఖీ చేసి పూజ మండపాలనందు మెరుగైన పూజలు భక్తులకు అందించుటకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ గంచి మల్లికార్జున ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అదితి గృహాలు పరిశీలన:

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానం దేవస్థానం కార్యనిర్వాహ అధికారి నాగేశ్వర రావు పరిశీలించారు, దేవస్థానం అధీనంలో నడప బడుచున్న అతిథి గృహాలైన కైలాస సదన్, గంగా సదన్, గోశాల తదితర ప్రదేశాలను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నం, డిఈ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

కోట, మేజర్న్యూస్: ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవాలని కోట మండల ఎంపీడీవో శంకరయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని ఊనుగుంటపాలెం సచివాలయ పరిధిలో స్వీప్ ఆక్టివిటీ చేయడం జరిగింది. గ్రామంలోని 192 ,193 పోలింగ్ కేంద్రాలనుపరిశీలించారు.అనంతరం గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ సెక్రటరీ రాజు, పోలీసు సిబ్బంది భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కులో భాగస్వామ్యం కావాలి

చిత్తూరు కార్పొరేషన్, మేజర్న్యూస్: ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో భాగస్వాములై ఓటు హక్కు వినియోగించుకోవాలని నినదించారు. ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం నగరంలోని కొంగారెడ్డిపల్లి సిఆర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నగరపాలక స్వీప్ బృందంతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షగిలి షన్మోహన్, ఆర్వో, జేసీ పి. శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ టీం శనివారం సీఆర్ రెడ్డి పాఠశాల విద్యార్థుల తో కలిసి కొంగారెడ్డిపల్లె పరిధిలోని పలు వీధుల్లో ఓటరు చైతన్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఎథికల్ వోటింగ్ వేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రతి ఓటరు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులంతా మా కుటుంబ సభ్యులతో తప్పకుండా ఓటు వేయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఇండియా కూటమి అభ్యర్థి రాకేష్ రెడ్డి

పుత్తూరు/నింద్ర, మేజర్న్యూస్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగిరి నియోజవర్గం నింద్ర మండలంలో శ్రీరామపురం, కావనూరు,కొప్పెడు, ఐ ఆర్ కండ్రిగ, ఎంఎస్వి పురం,ఎలగటూరు, కీలంపాకం, చవరం బాకం ఆరూరు గ్రామ పంచాయతీలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ కేంద్రంలో బిజెపి వ్యతిరేక విధానాలకు స్పష్టి పలకాలన్న, జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన పోవాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ బాబు, ఉదయ్ కుమార్ ,సుబ్రహ్మణ్యం,కైలాసం,పరందామన్ ,పుహలేంది పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ధిల్లీ,జనరల్ సెక్రటరీలు పురుషోత్తం రెడ్డి, వడమాల పేట మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుధాకర్, దేశయ్య,చిరంజీవి రెడ్డి, ఎస్సి నాయకులు రత్నం,నగిరి రూరల్ ప్రెసిడెంట్ కుమార్, పుత్తూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోహితరాజు,రజనీ దేశప్ప, శివ, హరిబాబు, వెంకటేష్, మహేష్,హరీష్,చిన్ని,సతీష్ రాజా,దేవ, సెందిల్ పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

తిరుపతిరెవెన్యూ మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 74వ పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలోని స్థానిక కొర్లగుంట ఏరియాలో చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకల్ని సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర నాయకులు సత్తు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా నారా చంద్రబాబు నాయుడు గారిని రాష్ట్రంలోని ప్రజలందరూ కూటమి అభ్యర్థులు గెలిపించుకుని ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్ర కుమార్ బాలరాజులు మధు రాయల్ వెంకటేష్ నాయుడు కిష్టప్ప వెంకటేశ్వర్లు కుమార్ ప్రసాద్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా నవీన్ గుప్తా నామినేషన్ దాఖలు

తిరుపతి మేజర్ న్యూస్ : విసీ నవీన్ గుప్త వెలగపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బిజెపి తరపున 23- తిరుపతి పార్లమెంటు(ఎస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్.కి శనివారం , స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పత్రాలు(2 సెట్లు) అందజేశారు.

కూటమి సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థిగా మురళి నామినేషన్ దాఖలు

తిరుపతి మేజర్ న్యూస్ : 167-తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ కి సి.పి.ఐ. పార్టీ అభ్యర్థిగా పి.మురళి శనివారం నామినేషన్ పత్రాలు అందచేశారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న అన్నా ఫ్యామిలీ

చంద్రబాబు సమీక్షలో చేరిన అన్నా రామకృష్ణ, అన్నా మల్లీశ్వరి, అన్నా సంధ్య, అన్నా అనిత

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : యాదవ సామాజిక వర్గం, తిరుపతి రాజకీయంలో బలమైన అన్నా కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమీక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంతకాలంగా వైసిపి అధికార కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ఇటీవల వైసిపికి మూకుముడిగా కుటుంబంతో సహా అన్నా అనుచురలు భారీ సంఖ్యలో పార్టీకి రాజీనామా చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే తిరుపతిలో మారుతున్న రాజకీయ సమీకరణాలలో అన్న కుటుంబం టిడిపిలో చేరడంతో ఒక విధంగా వైసీపీకి పెద్ద దెబ్బ అని చెప్పుకోవచ్చు. తిరుపతిలో యాదవ సామాజిక వర్గానికి చెందిన అన్నా రామచంద్రయ్య కుటుంబం మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ తిరుపతిలో మారిన సమీకరణాల దృష్ట్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో అన్న రామచంద్రయ్య కుమార్తెలు అన్న అనిత, అన్న సంధ్యాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్లుగా గెలుపొందారు. అటు తర్వాత జరిగిన సమీకరణాలలో తమ కుటుంబానికి అన్యాయం జరిగిందని భావించిన అన్నా రామచంద్రయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతోపాటు ఆయన ఇద్దరు కుమార్తెలు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన తమ్ముడు అన్న రామకృష్ణ యాదవ్ ఆయన భార్య అన్న మల్లీశ్వరి సైతం వైసీపీని వీడారు. తాజాగా గూడూరు నియోజకవర్గంలో ప్రజాగలం సభకు హాజరైన చంద్రబాబు నాయుడు సమీక్షంలో శనివారం అన్నా కుటుంబంతోపాటు ఆయన మద్దతుదారులు, తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తిరుపతిలో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. దీంతో తిరుపతి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. అన్నా రామచంద్రయ్య కుటుంబానికి అత్యధిక ఓటింగ్ శాతం కలిగిన జీవకోన ప్రాంతంలో మంచి పట్టు ఉంది. అదేవిధంగా ఆయనకు యాదవ సామాజిక వర్గంలో బంధు వర్గం అనుచురుగణం భారీగా ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుపతిలో ఎదురీత తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.